18 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
మంగళవారం | 10 సెప్టెంబర్ 2024 | పేజీలు 11

# బంగారు నెమలి వాహనంపై వరసిద్ధుని వైభవం



**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానంలో ఈనెల 7 వతేది శనివారం నుంచి అత్యంత వైభవంగా జరుగుతున్న స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నమూడవ రోజు సోమవారం రాత్రి బంగారు నెమలి వాహనంపై శ్రీవరసిద్ధి వినాయక స్వామి వారు వైభవంగా ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈమేరకు ఆలయ ఉత్సవ ఉభయదార్లు అయిన కాణిపాకం, చినకాంపల్లి, చిగరపల్లి, కొత్తపల్లి, అగరంపలి, వడ్రాంపల్లి, దామర గుంట, కురప్పల్లి వంటి గ్రామాలకు చెందిన రెడ్డి వంశస్థులు ఉదయం స్వామి వారి మూల విరాట్‌కు అభిషేకం, ఉత్సవ మూర్తులకు ప్రధాన అర్చకులు యన్.సోమశేఖర్, ఉప ప్రధాన అర్చకులు కె.ధర్మేశ్వర్ గురుకుల్‌లు క్షీరాభి షేకం నిర్వహించారు. తరువాత రంగు రంగుల విద్యుత్ దీపాలతో, వివిధ రకాల విదేశ పరిమిళ పుష్పాలతో సర్వాంగా సుందరంగా అలంక రించారు. అనంతరం పగలు ఉత్సవమూర్తులను కాణిపాకం గ్రామా పురవీధులు గుండా, మంగళ వాయిద్యాలు కోలాటాలు, విచిత్ర వేషాలు, నడుమ గ్రామోత్సవం నిర్వహించారు. అలాగే ఆలయ ఈవో పట్టేం గురు ప్రసాద్ లు ఆలయ ప్రధాన అర్చకులు ఎన్. సోమశేఖర్, ఉప ప్రధాన అర్చకులు కె.ధర్మే శ్వర్ గురుకుల్, రాఘవేంద్ర స్వామి, గణేష్ స్వామి ఆధ్వర్యంలో రాత్రి ఆలయంలోని అనివేటి మండపంలోప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యగశాలలో సిద్ధి బుద్ధి సమేత శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఉత్సవ మూర్తులను వివిధ రకాల పరిమిళ పుష్పాలతో, రంగు రంగుల విద్యుత్ దీపాలతో అంకరించన బంగారు నెమలి వాహనంపై ఉంచి వేదపండితుల మంత్రఘోషనడుమ కాణిపాకం పుర వీధుల గుండా మంగలవాయిద్యాలు నడుమా బాణ సంచాలు పేలుస్తూ వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓలు విద్యసాగర్ రెడ్డి, రవీంద్రబాబు, హరి మాధవరెడ్డి, ఎస్వీ కృష్ణా రెడ్డి, సూపర్ డెంట్లు కోదండపాణి, వాసు, రంగస్వామిలతో పాటు అర్చకులు, వేదపండితులు, ఆలయ ఉభయదార్లు, వివిద ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించండి

**ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పకడ్బందీగా డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజనంను అమలు చేయాలి**

**చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** విద్యార్థులకు నాణ్యత గల పౌష్టికాహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారుసోమవారం కలెక్టరేట్‌లో విద్యాశాఖ అధికారులతో సమీక్ష నిర్వ హించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం అమలు లో మెనూ మార్పులపై క్షేత్రస్థాయిలో వివరాలు సేకరిం చాలన్నారు. క్షేత్రస్థాయిలో తల్లిదండ్రులు, విద్యార్థు లు, ఎస్ఎంసీ కమిటీ సభ్యుల నుంచి మిగతా 2లో

## సేవ చేయడంలో తృప్తి ఉంది

చీర్ల కిరణ్



వివరాలు 8లో

## తిరుమలలో విధులు నిర్వర్తిస్తున్న ప్రతి ఒక్కరూ సీపీఆర్ చేయు విధానాన్ని తెలుసుకోవాలి



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో విధులు నిర్వర్తిస్తున్న ప్రతి ఒక్కరూ సీపీఆర్ చేయు విధానాన్ని తెలుసుకోవాలని ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు తెలిపారు. సీపీఆర్ (హృదయ శ్వాసకోశ పునరుజ్జీవన చర్య) ప్రథమ చికిత్సపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. గుండె కొట్టుకోవడం ఆగిపోయినప్పుడు వారి ప్రాణాలను కాపాడేందుకు చేసే అత్యవసర ప్రక్రియే సీపీఆర్ అన్నారు. తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు సమీపి స్తున్న తరుణంలో పోలీసులు, టీటీడీ విజిలెన్స్ సిబ్బంది, స్కౌట్స్, శ్రీవారి స్వచ్ఛంద సేవకు లకు సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు మాట్లాడుతూ ఇటీవల కాలంలో శ్రీవారి దర్శనార్థం క్యూలైన్లో ఉన్న ఒక మహిళా భక్తురాలు గుండె పోటుతో కుప్ప కూలింది. అయితే సకాలంలో సీపీఆర్ చేసేవారు లేక ఆ మహిళా భక్తురాలు శ్వాస విడిచా రన్నారు. కావున తిరుమలలో విధులు నిర్వర్తిస్తున్న ప్రతి ఒక్కరికి సిపిఆర్ చేయు విధా నంపై అవగాహన కల్పించి, తిరుమలలో ఇలాంటి ఘటనలు పునరా వృతం కాకూడదనే ముఖ్య ఉద్దేశంతో పోలీసుశాఖ, టిటిడి విజిలెన్సు, రెడ్ క్రాస్ వారి సమన్వయంతో ఈరోజు సిపిఆర్‌పై అవగాహన కార్యక్రమాన్ని తిరుమల వైకుంఠం కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేశామ న్నారు. ఒక వ్యక్తి యొక్క గుండె కొట్టుకోవడం స్తంభించినప్పుడు మిగతా 2లో

GATE EDUCATIONAL INSTITUTIONS TIRUPATI
GATE INSTITUTE OF TECHNOLOGY & MANAGEMENT SCIENCES
(Approved by AICTE, New Delhi & Affiliated to Sri Venkateswara University, TIRUPATI)
MBA * MCA * BCA
CODE GTMT

DUAL SPECIALISATION IN
• Finance
• Human Resources
• Marketing • Systems
* MBA-120 Seats
* MCA-120 Seats
* BCA-120 Seats
• Special Classes for Communication Skills and Personality Development
• Campus Recruitment Training
Admissions OPEN
# Chiguruvada N. Kandriga, R.C.Road, TIRUPATI
Ph : 9966668861, 8099088704, 99892 94144
www.gatetirupati.com - www.facebook.com/gitamsbschool

## విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించండి

(మొదటిపేజీ తరువాయి)

మెనూ మార్పు పట్ల సలహాలు, సూచనలు రెండు రోజుల్లోపు సేకరించాలని తెలిపారు. ఈ కసరత్తును పకడ్బందీగా ప్రాధాన్యతగా భావించాలన్నారు. ప్రభుత్వ బడుల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతోందని వెల్లడించారు. ఈ సమావేశంలో డీఈఓ దేవరాజు, ఏపీసీ వెంకటరమణారెడ్డి, ఎంఈఓలు, హెచ్ఎంలు పాల్గొన్నారు.



## రైలు కింద పడి వ్యక్తి మృతి

**గూడూరు, మేజర్‌న్యూస్:** గంగా కావేరి ఎక్స్ప్రెస్‌లో ప్రయాణిస్తూ ఓ వ్యక్తి గూడూరు వద్ద కిందకు దిగి మళ్ళీ ట్రెయిన్ ఎక్కే క్రమంలో ప్రమాద వశాత్తూ రైలు కింద పడి దుర్మరణం పాలయ్యాడు. ఈ ప్రమాదంలో ఆ వ్యక్తి శరీరం రెండు ముక్కలుగా అవడంతో ప్రయాణికులు బీతిల్లి పోయారు. మృతుని వివరాలు తెలియాల్సి ఉందని రైల్వే పోలీసులు తెలిపారు.

## పదిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** 2024 వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ నిర్వహించిన పదవ తరగతి పరీక్షలలో 600మార్కులకు గాను 596 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు సాధించి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రశంసలు అందుకున్న చిత్తూరు నగరానికి చెందిన విద్యార్థిని వి.ఎన్.రోషిణిని సోమవారం చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్‌ను వారి స్వగృహం నందు కలవడం జరిగింది. ఇందులో భాగంగా ఎమ్మెల్యే విద్యార్థిని, వారి తల్లిదండ్రులను అభినందించి విద్యార్థిని ఉన్నత చదువులు కొరకు జిజేయం చారిటబుల్ ఫౌండేషన్ తరుపున రూ.10వేలను విరాళంగా అందించారు.



## చవితి సంబరాల్లో బంతి భోజనాలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** వినాయక చవితి వినాయక సంబరాలలో భాగంగా మూడవరోజు సోమవారం 35వ డివిజన్ ప్రతిభ స్కూల్ వద్ద ఎస్వీఎం శ్రీధర్ ఆధ్వర్యంలో బంతి భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, కార్పొరేటర్ ఆర్‌సి మునికృష్ణ హాజరై విగ్రహానికి పూజలు నిర్వహించి బంతి భోజనాలు ప్రారంభించారు. అనంతరం భక్తులందరికీ సహబంతి భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నగర ప్రధాన కార్యదర్శి మహేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్ నాగభూషణం, గోపీచంద్, వెంకట ముని, డివిజన్ జనరల్ సెక్రటరీ జగ్గా, శ్రీలక్ష్మి, రవితేజ నాయుడు, మైనం సురేష్ ధర్మారెడ్డి, సుజాతమ్మ, నిర్వాహకులు రాజా, వెంకీ, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



## వరద బాధితులకు గ్లామ్ స్టూడియోస్ ఆర్థిక సాయం

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పిలుపు మేరకు విజయవాడ వరద బాధితుల సహాయార్థం తమ సంస్థ మూడు రోజుల కలెక్షన్స్ రూ.46,100లను సోమవారం స్థానిక బీవీ రెడ్డి కాలనీ నందు గల చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్‌ను ఆయన నివాసం నందు కలసి ఆయన ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న జిజేయం చారిటబుల్ ఫౌండేషన్‌కు విరాళంగా అందజేశారు.




## తిరుమలలో విధులు నిర్వర్తిస్తున్న ప్రతి ఒక్కరూ సీపీఆర్ చేయు విధానాన్ని తెలుసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

లేదా ఊపిరితిత్తులు శ్వాస తీసుకోలేని స్థితిలో ఉన్నప్పుడు వెంటనే, పక్కన ఉండే వారు దాన్ని మళ్ళీ కొట్టుకునేలా చేసే ఒక అత్యవసర ప్రక్రియను హృదయ శ్వాసకోశ పునరుజ్జీవన చర్య అంటారన్నారు. ఈ మధ్య కాలంలో గుండెపోటు కేసులు విపరీతంగా పెరిగిపోయాయి. చిన్న, పెద్ద అనే తేడా లేదు. ఎలాంటి జబ్బులు లేకుండా ఆరోగ్యంగా ఉన్న వారు సైతం గుండెపోటు బారిన పడుతున్నారు. సడెన్‌గా హార్ట్ ఎటాక్‌తో కుప్పకూలిపోతున్నారు. చికిత్స అందించడం ఏ మాత్రం ఆలస్యం అయినా ప్రాణాలు గాల్లో కలిసిపోతాయి. ఇలాంటి పరిస్థితుల్లో గుండెపోటు బాధితులను కాపాడేందుకు ఉన్న తక్షణ మార్గం సీపీఆర్. ఈ అత్యవసర చికిత్స ద్వారా బాధితుల ప్రాణాలను కాపాడేందుకు ఎక్కువగా అవకాశాలు ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరూ సిపిఆర్ చేయు విధానాన్ని తెలుసుకుని తిరుమలలో ఏ సమయంలో అయినా భక్తులకు మంచి సేవలు అందించడానికి సిద్ధంగా ఉండాలని ఎస్పీ పిలుపునిచ్చారు. రెడ్ క్రాస్ డాక్టర్లు ఈ కార్యక్రమం ద్వారా తిరుమలలో పనిచేస్తున్న పోలీసులు, టీటీడీ విజిలెన్స్ సిబ్బంది, స్కౌట్స్ అండ్ గైడ్స్, శ్రీవారి సేవకులు, ఇతర శాఖల అధికారులు సిబ్బందికి సిపిఆర్ ప్రథమ చికిత్స చేసే విధానాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల అదనపు ఎస్పీ రామకృష్ణ, తిరుమల డీఎస్పీ విజయ్ శేఖర్, సిఐలు విజయ్ కుమార్ తిరుమల వన్‌టౌన్, మురళీమోహన్రావు తిరుమల టూ టౌన్, హరి ప్రసాద్ తిరుమల ట్రాఫిక్, ఎస్ఐలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## దేశానికి రాజైన ఒకప్పటి శిష్యుడే



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** దేశానికి రాజైనా, ప్రధానమంత్రి అయిన, రాష్ట్రపతి అయినా ఏదో ఒక గురువుకు శిష్యుడు అని పాకాల జడ్పీటీసీ పద్మజారెడ్డి అన్నారు. సోమవారం పాకాల యన్.వి.యన్.పాఠశాలలో మండల స్థాయి ఉపాధ్యాయ దినోత్సవం మండల విద్యా శాఖాధికారి బాబ్జి అధ్యక్షతన నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తికి చాలా పేరు ఉందన్నారు. ప్రతి వ్యక్తికి తల్లి మొదటి గురువు అయితే, ఉపాధ్యాయులు ఆ తర్వాత ఆ విద్యార్థి వెదుగుదలకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు.డాక్టర్ సర్వే పల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజు సందర్భంగా ఈ రోజు మనం ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5వ తేదీ ఉపాధ్యాయ దినోత్సవం జరుపుతున్నారన్నారు. ఎంపీడీఓ ప్రభాకర్ మాట్లాడుతూ సమాజంలో రాష్ట్రపతికి ఉన్న గౌరవం ఉపాధ్యాయులకు ఉందని తెలిపారు. ఎంఈఓ బాబ్జి మాట్లాడుతూ రేపటి పౌరువులను తీర్చి దిద్దే వారే ఉపాధ్యాయలను పేర్కొన్నారు. ఉపాధ్యాయులు ఇంటి దగ్గర కన్నా ఎక్కువ సమయం పాఠశాలలోనే గడపుతారని, అందువల్ల పిల్లలకు ఉపాధ్యాయలే తల్లిదండ్రులతో సమానం అని అన్నారు. ఎంఈఓ-2 లింగయ్య మాట్లాడుతూ సమాజానికి మార్గదర్శకులను తయారు చేసే వారే గురువులని తెలిపారు. అనంతరం జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక అయిన ముగ్గురు ఉపాధ్యాయులు అయిన బాలసుబ్రమణ్యం, శ్రీరంజని, రూత్ పావనిలను, మండల స్థాయిలో ఎంపిక కాబడిన ఉపాధ్యాయులను సత్కరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ రఫీ, నాగరాజ, సుమలత, చౌదరి, నరసింహ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కోళ్ళ మిట్టలో అన్నదానం



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలోని కోళ్ళ మిట్టలో పెరిం బేటి బ్రదర్స్ బాలక్రిష్ణ 'శ్రీనివాసులు జ్ఞాపకార్థం సందర్భంగా స్నేహితులు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగ అన్న దానం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అందరివాడు రాజకీయ అపర చాణక్యుడు సూళ్లూరుపేట పట్టణం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆకుతోట రమేష్ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాలక్రిష్ణ శ్రీనివాసులు మన మధ్యలో లేకపోవటం బాధాకరం కాని ఇంత మంది మనస్సున్న స్నేహితులను సంపాదించు కోవడం అన్నదమ్ములు మృతిచెంది పరలోకంలో ఉన్నప్పటికి బాలోకంలో ఉన్న మిత్రులు వారి జ్ఞాపకార్థంగా అన్నదాన కార్యక్రమం చేపట్టడం నాకు గర్వంగ ఉందన్నారు ఈ కార్య క్రమంలో మేడా సాయి ఈతకొట్టు వెంకటసురేష్ 'స్నేహితులు దుర్గాప్రసాద్ 'చెంచుక్రిష్ణ కమలాకర్ బాలాజి దయాకర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## అపోలో యూనివర్సిటీలో రెండు రోజులు చర్చా వేదిక

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగరంలోని స్థానిక మురకంబట్టు నందు గల అపోలో యూనివర్సిటీలో ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ లో భాగంగా మెంటల్ హెల్త్ మ్యాటర్స్ అట్ వర్క్ అనే అంశంపై అక్టోబర్ 9, 10వ తేదీలలో చర్చ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైస్ ఛాన్సర్ డాక్టర్ వినోద్ భట్ తెలిపారు. సోమవారం మధ్యాహ్నం అపోలో యూనివర్సిటీలో ఇందుకు సంబంధించిన బ్రోచర్ను ఆయన విడుదల చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దీనికి సంబంధించి అక్టోబర్ 5వ తేదీ నుంచి 8వ తేదీ వరకు ప్రీ కాన్ఫరెన్స్ ఈవెంట్స్ లో భాగంగా అవగాహన ర్యాలీతో పాటు, మూడు రోజులు సైకాలజీ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. 9, 10 తేదీల్లో ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్కు ముఖ్య వక్తలుగా కెనడా నుంచి మధు భరద్వాజ్, ఆఫ్రికా నుంచి డాక్టర్ సండ్రా జుంబే, నేపాల్ నుండి డాక్టర్ నరేంద్ర సింగ్ తగుణ, మరి కొంతమంది వక్తలు పాల్గొంటారని వెల్లడించారు. పదవ తేదీ ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులచే పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దేశంలోని స్కాలర్లు, విద్యార్థులు, ప్రముఖ వైద్యులు, వక్తలు, ఆచార్యులు, అధ్యాపకులు, పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రిజిస్ట్రార్ డాక్టర్ ఎం పోతరాజు, డీన్ డాక్టర్ కే భాస్కర్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ఎస్.హసీనా, జాయింట్ సెక్రటరీ డాక్టర్ పి.సుధ, కోఆర్డినేటర్లు డాక్టర్ కబిలాన్ అన్నాదురై, డాక్టర్ సుబ్రమణ్యం, డాక్టర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## గణపతి సేవలో శుఖ బ్రహ్మ ఆశ్రమ పీఠాధిపతి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం నాగుల గుంట వద్ద ధర్మపరిరక్షణ గణపతిని శుఖ బ్రహ్మ ఆశ్రమ పీఠాధిపతులు విద్య స్వరూపానంద గిరి స్వామీజీ దర్శించుకున్నారు. స్వరూపానందగిరిస్వామి మాట్లాడుతూ అధర్మం లోకంలో విజృంభించినప్పుడు ధర్మాన్ని పరిరక్షించడానికి భగవంతుడు ఉద్భవిస్తాడని, అనే నీతివాక్యంతో ఏర్పాటు చేసిన సత్యవ్రత భాస్కర క్షేత్రం అన్నదానట్రస్ట్ సభ్యులకు ఆయన అభినందనలు తెలియజేశారు. మానవాళి అధర్మాన్ని వదలకపోతే కర్మ వెంటాడుతుందనేది గుర్తించు కోవాలని స్వామీజీ అన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు ధర్మాన్ని పాటించి ఆ మహావిష్ణు కృపకు పాత్రులు కావాలన్నారు. సంభవామి యుగే యుగే. ఎవరైనా సరే ఎంతటి వారైనా సరే సరే. ధర్మాన్ని పాటించకపోతే అప్పుడు దేవుడు సాక్షాత్కరిస్తాడని ఈ సందేశంతో మేము ఈ సందేశాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేశారు.



## గుంతల మయమైన రోడ్లు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పుంగనూరు నుండి రామసముద్రం వైపు వెళ్లే రోడ్డులో ప్రసన్నయ్య గారి పల్లి దగ్గర హంద్రీనీవా కాలవ డ్యామ్ ముందుఉన్న రోడ్డు గుంతలమైనది ప్రతినిత్యం స్కూల్ బస్సులు, వేల సంఖ్యలో వాహనాలు తిరుగుతుంటాయి గుంతలు ఎక్కువగా ఉండటం వల్ల వాహన చోదకులు వాహనాలు నడిపేందుకు ఇబ్బంది పడుతున్నారు ఈ ప్రాంతంలో ఇప్పటికే ఎక్కువమంది ప్రమాదాలు గురవుతున్నారు ఇప్పటికే పలుమార్లు ఆర్ అండ్ బి అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ సంబంధిత అధికారులు స్పందించలేదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్న స్థాయి అధికారులు చొరవ తీసుకొని ఈ రోడ్లను బాగు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



## అక్రమ గ్రానైట్ లారీ సీజ్



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** పాలసముద్రం మండలంలో ఆదివారం అర్ధరాత్రి పర్మిట్ లేకుండా తమిళనాడుకు అక్రమంగా తరలిస్తున్న గ్రానైట్ లారీని సీజ్ చేసినట్లు ఎస్ఐ భారతి తెలిపారు.

## ప్రజా సమస్యలపై కడ పీడీకి ఫిర్యాదు

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మండలం, పరిధిలోని చెక్కునత్తం పంచాయతీ పరిధిలో వివిధ ప్రజా సమస్యల మీద కడ పీడీకి గ్రామస్తులు సోమవారం వినతిపత్రం అందజేసారు. చెక్కునత్తం పంచాయతీ పరిధిలో వివిధ సమస్యలను రాష్ట్ర తెలుగు యువత కార్య నిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి, వివిఎస్ చైర్మన్ కనకరాజు, గణేష్, సుందర్‌లు వినతి పత్రం అందజేశారు.



## రవిచంద్రారెడ్డి కుటుంబాని ఎమ్మెల్యే పరామర్శ

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని పందిళ్ళ పల్లి గ్రామచాయతీ ముదిరెడ్డిపల్లి కి చెందిన మాజీ మండల ఉపాధ్యక్షులు, మాజీ సింగిల్ విండో చైర్మన్ మల్లా రవిచంద్రారెడ్డి సతీమణి శోభ గతవారంలో మరణించారు. ఈ నేపత్యంలో సోమవారం తంబళ్ళపల్లి శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి రవిచంద్రా రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శచడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు నాగభూషణం రెడ్డి, పద్మనాభరెడ్డి, ఓబుల్ రెడ్డి, జంగాలపల్లి వెంకట్రమణ, దుర్గసముద్రం చెంగారెడ్డి, గణేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఐని కలిసిన ఉప సర్పంచ్

**ఓజిలి, మేజర్‌న్యూస్:** ఇటీవల నూతనంగా ఓజిలి ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై స్వప్నని గుర్రంకొండ ఉప సర్పంచ్ యళ్ళ.వినోద్ కుమార్ నాయుడు సోమవారం పోలీస్ స్టేషన్లో ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవలు అందించాలని కోరారు. పేదవారికి, సామాన్య ప్రజలకు పోలీస్ స్టేషన్‌లో న్యాయం జరిగేలా చూడాలని కోరారు.




# పక్కాగా ఓటర్ల జాబితా ఇంటింటి సర్వే : ఆర్డీఓ

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** స్పెషల్ సమ్మరీ రివిజన్ 2025లో భాగంగా ఓటర్ల జాబితా ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని పక్కాగా చేపట్టాలని చిత్తూరు ఆర్డీవో చిన్నయ్య చెప్పారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ 2025లో భాగంగా ఎన్నికల కమిషన్ నిర్దేశించిన కార్యక్రమాల నిర్వహణపై చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలోని బూత్ లెవెల్ ఆఫీసర్ల ప్రత్యేక సమీక్ష సమావేశం సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించారు. ఆర్డీఓ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిర్దేశించిన కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం ఆయా తేదీల్లోగా పూర్తి చేయాలన్నారు. ప్రధానంగా బిఎల్వో యాప్ లో వివరాల నమోదు కోసం ఇంటింటి సర్వే క్షేత్ర స్థాయిలో పక్కాగా చేయాలన్నారు. ముసాయిదా ఓటర్ల జాబితాలోని వివరాలను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి యాప్‌లో నమోదు చేయాలన్నారు. జాబితాలో నాణ్యమైన ఫోటోలే ఉండేలా చూడాలని, ఓటర్ల స్థానంలో ఇతర ఫోటోలు ఉంటే సత్వరం గుర్తించి తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సహాయ కమిషన ఎ.ప్రసాద్ మాట్లాడుతూ బీఎల్వోలు ఇంటింటి సర్వేను ఈనెల 21వ తేదీ లోపల పూర్తి చేయాలని, ఓటర్ల జాబితాలో తప్పులు లేకుండా జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ కళావతి, ఈ-డీటీ హిమగిరి, ఏఎస్వో సౌందర్ రాజన్, మేనేజర్ గోపాలకృష్ణ వర్మ పాల్గొన్నారు.



## జర్నలిస్టులకు సన్మానం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:**

పట్టణంలో గల ఆర్యవైశ్య కన్యకాపరమేశ్వరీ ఆలయం నందు సోమవారం జర్నలిస్ట్ దినోత్సవాన్ని పురష్కరించుకొని వాసవి, వనితా క్లబ్, ఆర్యవైశ్య సంఘంచే మండలంలో గల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రుల సేవలను కొనియాడుతూ, పత్రికలు, చానళ్ళు నిస్వార్థంగా పనిచేయాలని వనితా క్లబ్ ఇంటర్ నేషనల్ డైరెక్టర్ నాగలక్ష్మి అన్నారు. ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు కృష్ణమూర్తి మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎనలేనిదని, వారిని ఎంతగౌరవించిననూ తక్కువే అని మారుమూల జరిగే విషయాలను సైతం ప్రపంచానికి చాటుతున్న ఏకైక కర్షకుడు జర్నలిస్టే అని, ఎవరికైనా విశ్రాంతి ఉంటుందేమో గాని జర్నలిస్ట్ అనే వాడు అలుపెరగని సైనికుడని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక జర్నలిస్టులు హెచ్.యం.టివి మహేష్, ఆంధ్రజ్యోతి రామారావు, ఈనాడు శంకర, విశాలాంధ్ర శ్రీనివాసులు, నేటి దినపత్రిక సూర్య ఉత్తరాది హరిప్రసాద్, ప్రజాశక్తి రాజేష్, నేటి మనదేశం మురళీ, కురుక్షేత్రం రమేష్, మనం వెంకట్రమణ, ఉత్తరప్రభ లీలాకుమార్ నాగ్, ఏపి అఖిల పక్షం కూరపర్తి శ్రీనివాసులు, ఆంధ్రపత్రిక చిన్నా, ఆర్యవైశ్య సంఘం, వనితా క్లబ్ సభ్యులు, వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే నానిపై తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపైన చర్యలు తీసుకోండి

**చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానిపై అసత్య ఆరోపణలు తగదు**

**రామచంద్రపురం టీడీపీ నాయకులు పోలీసులకు ఫిర్యాదు**



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానిపై అసత్య ఆరోపణలు తగదని రామచంద్రపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేకల తిరుమలరెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియాలో ఎమ్మెల్యేపై తప్పుడు అవినీతి ఆరోపణలపై వాట్సప్ గ్రూపులో పెట్టిన అడ్మిన్‌లపై ఎస్‌హెచ్‌ఓ యోబుకు ఆదివారం ఫిర్యాదు చేశారు. తిరుపతి రూరల్ మండలంలో పంచాయితీ కార్యదర్శులు బదిలీపై చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ముడుపులు తీసుకుంటున్నట్లు సాక్షి దినపత్రికలో ప్రచురించడం బాధాకరమన్నారు. ఆధారాలు లేని ఆరోపణలు చేస్తే టిడిపి కార్యకర్తలు సహించారని హెచ్చరించారు. ఎమ్మెల్యే పై అసత్య ఆరోపణలు చేస్తే తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి చినబాబు, మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జనార్దన్ చౌదరి, కోర హరి ప్రసాద్ నాయుడు, ముని రామిరెడ్డి, ధనుంజయ రెడ్డి పాల్గొన్నారు.

# శ్రీవారిని దర్శించుకున్న పలువురు తెలంగాణ రాజకీయ ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. సోమవారం ఉదయం విఐపి విరామ సమయంలో తెలంగాణ ఎమ్మెల్యే మల్లారెడ్డి, తెలంగాణ ఎమ్మెల్సీలు మధు సూధనాచారి, తక్కెళ్లపల్లి రవీందర్ రావులు వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేద ఆశీర్వచనం అందించారు. ఆలయ అధికారులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల మల్లారెడ్డి మీడియాతో మాట్లాడుతూ నేను కోరిన కోర్కెలు తీర్చిన ఆ వేంకటేశ్వరునికి నడక మార్గం గుండా తిరుమలకు చేరుకొని మొక్కులు చెల్లించుకున్నట్లు తెలిపారు. ఏపీలో చంద్రబాబు సువర్ణ పాలన ప్రారంభం అయ్యిందన్నారు. 74ఏళ్ల వయస్సులో చంద్రబాబు తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తూ సహాయక చర్యలు పరిశీలిస్తున్నారని తెలిపిన ఆయన వరద నీటిలోనే 30కిలోమీటర్లు పర్యటించి ప్రజలను కాపాడిన ఘనత చంద్రబాబుదేనని స్పష్టం చేశారు. ఆయనకు ఉన్న అనుభవంతో పెద్ద ఎత్తున వచ్చిన వరద విపత్తు నుంచి ప్రజలను ఆదుకున్నారన్నారు. వర్షాలు తక్కువ అవ్వాలని, తెలంగాణ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని ప్రార్థించానని తెలిపారు. రైతులు ఆత్మహత్య చేసుకోకూడదని కోరుకున్నట్లు తెలియజేశారు. నేను ఏ పార్టీలోకి వెళ్లడం లేదని స్పష్టం చేసిన ఆయన అవసరం వస్తే చెప్తానన్నారు.



## జ్ఞాన సిద్ధి వినాయక స్వామి సేవలో ఎమ్మెల్యే బొజ్జల

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని గాంధీ వీధి జ్ఞాన సిద్ధి వినాయక స్వామిని ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ కుమార్ విశిష్ట అతిథిగా విచ్చేశారు. గాంధీ వీధి వాస్తవ్యుడైన మైనంపాటి దయాకర్ దంపతులు ఒక లక్ష రూపాయలు విలువచేసే వెండి ఆభరణాలు తయారు చేసి వినాయక స్వామికి ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం చిన్న పిల్లలు నృత్య ప్రదర్శన స్థానికులను విశేషంగా ఆకర్షించడం పిల్లలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు కాసరం రమేష్, జ్ఞాన సిద్ధి వినాయక స్వామి నిర్వాహకులు కిషోర్ మధు, కుప్పయ్య, వరదరాజులు, మహేష్, వివేక్. సీను, రాకేష్ నవీన్, మైనంపాటి సుధ, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తీశ్వరుడు సేవలో రవిశంకర్ గురూజీ

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం స్వామి అమ్మవార్ల దర్శనానికి రవిశంకర్ గురూజీ సోమవారం విచ్చేశారు. వారిని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎన్.వి.ఎస్.ఎన్ మూర్తి స్వాగతం పలికి శ్రీజ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రత్యేక దర్శనం చేయించారు. శ్రీమృత్యుంజయ స్వామి సన్నిధానంలో రవిశంకర్ గురూజీని శేష వస్త్రంతో సత్కరించి శ్రీజ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి తీర్థ ప్రసాదాలను చిత్రపటాన్ని అందజేశారు. వేద పండితులు వేదమంత్రాలతో ప్రత్యేకంగా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్మాధికారి ఎన్ వి ఎస్ ఎన్ మూర్తి. డిప్యూటీ ఈవో ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున్ ప్రసాద్, ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## కొండ మల్లీశ్వరస్వామికి పూజలు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** డిఆర్ అండ్ కండ్రిగ సమీపంలోని అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ కొండ మల్లీ శ్వర స్వామికి సోమవారం హారతి పూజ జరిగింది. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్య నిర్వాహకులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



## గుడిమల్లం పరుశురామేశ్వరాలయం స్వామి సేవలో మంత్రి నారా లోకేష్ పర్సనల్ సెక్యూరిటీ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** మంత్రి నారా లోకేష్ పర్సనల్ సెక్యూరిటీ అధికారి టి. వెంకట రమణ, టిడిపి నాయకులు కుమ్మరి కండ్రిగ కుమార్, చెల్లూరు వెంకటసుబ్బయ్య, గుడిమల్లంలో వెలసి ఉన్న శ్రీ పరుశురామేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామి అభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమానికి విరాళంగా టి. వెంకటరమణ 10,116. కుమ్మరి కండ్రిగ కుమార్ 5,0116, చెల్లూరు వెంకటసుబ్బయ్య 1,116 విరాళం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ బత్తల గిరి నాయుడు వారికి కండువా కప్పి స్వామి ప్రసాదాలు చిత్ర పటాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా సిఏ ప్రవీణ్, టిడిపి నాయకులు సత్ర వాడ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## చంద్రబాబును అరెస్ట్ చేయించిన జగన్ పైశాచిక చర్యకు ఏడాది పూర్తి

### - టీడీపీ జిల్లా నాయకులు



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** నిస్వార్థ నాయకుడు, ప్రజాసేవే పరమావధిగా భావించే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి అక్రమ అరెస్టు చేయించిన సంఘటన కు నేటితో ఏడాది కాలం పూర్తయిందని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సి ఆర్ రాజన్, మాజీ ఎమ్మెల్సీ రాజ సింహులు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ తెలిపారు. సోమవారం నగరంలోని స్థానిక జిల్లా టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో వారు మాట్లాడుతూ గత సంవత్సరం సెప్టెంబర్ తొమ్మిదవ తారీకున ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజా పర్యటనలో ఉన్న నారా చంద్రబాబు నాయుడుని ప్రాథమిక సాక్షాదారాలు ఏమీ లేకున్నా, జగన్మోహన్‌రెడ్డి, పైశాచిక, వికృత రాజకీయాలతో, అధికార దుర్వినియోగంతో, స్కిల్ డెవలప్మెంట్ కేసులో అవకతవకలు జరిగాయని తప్పుడు కేసులు బనాయించి అక్రమ అరెస్ట్ చేయడం జరిగినదని, 14 సంవత్సరాల ముఖ్యమంత్రిగా ఆంధ్ర రాష్ట్రాన్ని పరిపాలించిన ఒక మేధావి ని, ముందు చూపు ఉన్న నిస్వార్థ నాయకుడిని తప్పుడు కేసులు పెట్టి జైల్లో పెట్టడంతో ప్రజాస్వామ్యవాదుల, ప్రజల హృదయాలు బరువెక్కి ఆ మహా నాయకుడు కోసం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు రాష్ట్రాలతో పాటు అటు భారతదేశం పూర్తిగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు కార్యకర్తలు నాయకులు, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రోడ్లపై నిరసన కార్యక్రమాలు చేపట్టి చంద్రబాబు అరెస్ట్ ప్రజాస్వామికమని గొంతెత్తి సభ్య సమాజానికి తెలియజేశారు. ఒక ఫ్యాక్షనిస్టు ముఖ్యమంత్రి, అసమర్థత ముఖ్యమంత్రి, వికృత చేష్టల ముఖ్యమంత్రి పరిపాలన వలన రాష్ట్ర ప్రతిష్ట మంట కలిసిందని, రాజ్యాంగానికి చీకటి రోజు అని రాజకీయాలు అంటే నే ప్రజల అసహ్యించుకునే విధంగా జగన్మోహన్ రెడ్డి పరిపాలించాడని దీని పర్యవసానం 2024 ఎన్నికలలో ఇలాంటి వికృత చేష్టలు చేసే జగన్మోహన్ రెడ్డిని ఇంటికి సాగనంపాలని ప్రజలను నిర్ణయించుకొని సార్వత్రిక ఎన్నికలలో వైసీపీ పార్టీకి 11 స్థానాలకు పరిమితం చేసి, జగన్మోహన్ రెడ్డికి ప్రతిపక్ష హోదా కూడా ఉండకూడదని చెంపపెట్టు లాంటి తీర్పునిచ్చారు ఒక నిర్దోషిని 53 రోజులు జైల్లో పెట్టి వికృతానందం పొందిన, నీచ చరిత్ర జగన్మోహన్ రెడ్డిదని చరిత్ర పుటల్లోకి ఎక్కాడు ఏదేమైనా ప్రజల కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కాలకేయులు లాంటి జగన్మోహన్ రెడ్డి క్రూర పరిపాలన నుంచి ప్రజలకు విముక్తి కలిగించి సుపరిపాలన అందిస్తున్న చంద్రబాబు నాయుడు పోరాట పటిమకు అభినందనల్ను తెలియజేస్తున్నామన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో పార్లమెంటు తెలుగు యువత అధికార ప్రతినిధి వల్లేరు అమర్నాథ్ నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకటేష్, రబ్బి, సునీల్ కుమార్, విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల నుంచి వసూళ్లు చేస్తే చర్యలు తప్పవు

### - ఉపకులపతి ఆచార్య అప్పారావు



తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్: శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని అకడమిక్, పరీక్షల విభాగాలను సోమవారం ఉపకులపతి ఆచార్య అప్పారావు ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు పరీక్షల విభాగం, అకడమిక్ విభాగాలలో కొంతమంది సెక్షన్ అధికారులు విద్యార్థులను తమ చుట్టూ తిప్పుకోవడం సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. వివిధ విభాగాలలో విద్యార్థుల నుంచి మామూళ్లు వసూలు చేసి, అవినీతికి పాల్పడే అధికారులపై చర్యలు కఠినంగా తీసుకుంటామని హెచ్చరించారు. పరీక్షల విభాగం, అకడమిక్ విభాగాలలో పెండింగ్లో ఉన్నటువంటి ఫైల్స్ అన్ని ఏ రోజుకు ఆ రోజు ఇచ్చే విధంగా పారదర్శకంగా పనిచేయాలని సూచించారు. ఆయా విభాగాలలో ఫైళ్ల మంద గమనంపై ఆరా తీసి, సంబంధిత అధికారుల నుంచి వివరణ అడిగి తెలుసుకున్నారు. పరీక్ష విభాగంలోని పలువురు సిబ్బందికి సకాలంలో సర్టిఫికేట్లు అందించి విద్యార్థులకు మంచి చేయాలని సూచించారు. మీరు చేసే ఎటువంటి అవినీతి, అక్రమ కార్యక్రమాలు బయట ప్రపంచంలో వర్సిటీ పేరు ప్రతిష్టలు పూర్తిగా నాశనం అవుతాయని, దీన్ని దృష్టిలో ఉంచుకొని వర్సిటీ ప్రతిష్టను పెంచే విధంగా విధులను నిర్వర్తించాలని సూచించారు. వర్సిటీ సిబ్బంది పరిపాలన భవనంలోనే కాకుండా వివిధ విభాగాలలో పనిచేసే సిబ్బంది సకాలంలో విధులకు హాజరుకావాలని, కళాశాల, వర్సిటీ సమయపాలనను పూర్తిస్థాయిలో పాటించాలని, లేనిపక్షంలో లాంటి అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కాణిపాకం దేవాలయానికి రెండు టన్నుల కూరగాయల వితరణ

**శాంతిపురం మేజర్‌న్యూస్:** కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయకుని బ్రహ్మోత్సవాల సందర్భంగా సుమారు రెండు టన్నుల కూరగాయలను మండలం జిల్లా పరిషత్ సభ్యులు శ్రీనివాసులు వారి మిత్రబృందం కాణిపాకం ఆలయ నిర్వాహకులకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయంభువు వరసిద్ధి వినాయకుడి దేవస్థానానికి కూరగాయలను అందించడం దైవకార్యంగా భావించినట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆయన తన మిత్ర బృందం కుటుంబ సభ్యులతో కలిసి వినాయకుడిని దర్శనం చేసుకున్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీనివాసులు కుటుంబ సభ్యులు, మిత్రులు పగడాల సురేష్, బాబురెడ్డి, సుధాకర్‌రెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డి, పాల్గొన్నారు.



## రెండోరోజుకి 500 వినాయక విగ్రహాలు నిమజ్జనం

**వాకాడు, మేజర్‌న్యూస్:** వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకొని రెండవ రోజు సుమారు 500 పైగా వినాయక విగ్రహాలను సముద్రంలో నిమజ్జనం చేశారు. వాకాడు మండలం తూపిలి పాలెం సముద్ర తీరంలో వినాయక చవితి భక్తులు సందడి చేశారు, నాయుడుపేట, గూడూరు, ఓజిలి చిట్టమూరు కోట వాకాడు ప్రాంతాల నుండి వందల సంఖ్యలో ట్రాక్టర్లు, ఆటోలలో, లారీలులో వారి సంఖ్యలో జనాలు వినాయక నిమర్జనానికి తిలకించారు, సముద్రం తీరాన పోలీసులు గట్టి బందోబస్తు చేపట్టారు. రోడ్డు మార్గం భక్తులకు ఎలాంటి అంతరాయం కలగకుండా ఏర్పాటు చేశారు, సోమవారం నాయుడుపేట గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు సముద్రంలో గల్లంతు అయ్యారు. ఆ ముగ్గురులో ఒకరిని పోలీసులు కాపాడగలరు. పోలీసులు ఇంకా పెంచాలని ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు, వచ్చినటువంటి భక్తులకు ప్రమాదం జరిగినప్పుడు ఆ ప్రాంతంలో మెడికల్ క్యాంపులో వైద్య సిబ్బందిని పెంచాలని భక్తులు కోరుతున్నారు.



# శ్రీ కట్ట పుట్టాలమ్మ దేవాలయంలో ముదురుతున్న వివాదం

**రేణిగుంట, మేజర్ న్యూస్:** మండలంలోని కరకంబాడిలో వెలసిన శ్రీ కట్ట పుట్టాలమ్మ దేవాలయంలో రోజురోజుకి వివాదాస్పద మవుతుంది. ఆలయ కొత్త కమిటీ సభ్యులకు ఆలయ ధర్మకర్త మధ్యలో జరుగుతున్న వివాదం రోజురోజుకి తీవ్రమైన నాటకీయ పరిణామ క్రమంలో జరుగుతుందని స్థానిక ప్రజలు, భక్తులు




ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అమ్మవారి జాతర చాటింపుతో మొదలైన వివాదం చినికి చినికి గాలువనుల మారి పోలీస్ స్టేషన్ కి చేరింది. ఈ క్రమంలో సోమవారం గ్రామస్తులకు తెలియకుండా ఆలయ కమిటీ సభ్యులు ఆలయ హుండీని తెరిచి అందులో ఉండే నగదును లెక్కించటంతో మళ్లీ వివాదం మొదటికి వచ్చింది అని ఆలయ హుండీ తెరిచిన విషయాన్ని ఆలయ ధర్మకర్త కూర కాలవ వాసు తీవ్రంగా ఖండిస్తు గ్రామంలో నిరభించిన విలేకర్ల సమావేశంలో ఈ సందర్భంగా వంశపార్య ధర్మకర్త రామచంద్రయ్య, ఆయన సతీమణి విలేకరులతో మాట్లాడుతూ ఎవరి ఆమోదం లేకుండా నలుగురు వ్యక్తులు గ్రామంలో జాతర చాటింపు వేశారని అన్నారు. జాతరను అందరి ఆమోదంతో జరుపుదాం అని అనడం వల్లనే నా కుమారుడు వాసు అక్రమంగా అరెస్టు చేశారని ఆమె ఆవేదన చెందారు. ఏ తప్పు చేయని నా కుమారుడిని ఎందుకు అరెస్టు చేశారో మాకు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఆలయంలో వస్తున్న ఆదాయాన్ని కాజేసేందుకే కుట్ర పూరిత పనులు చేస్తున్నారని తెలిపారు. దేవాలయాన్ని దేవాదాయ శాఖ స్వాధీనం చేసుకోవాలని కోరారు.

# నిమజ్జనానికి వెళ్లి ఒకరి మృతి, ఒకరి గల్లంతు, మరొకరు సురక్షితం

**వాకాడు, మేజర్‌న్యూస్:** నాయుడుపేట గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు మండలంలో తూపిలిపాలెం సముద్ర తీరం వద్దకి సోమవారం వినాయక విగ్రహాలు తీసుకొని నిమజ్జనానికి వచ్చిన సముద్రంలో గల్లంతయ్యారు. వాకాడు పోలీసులు కథనం మేరకు నాయుడుపేట పట్టణానికి చెందిన ముగ్గురు యువకులు వినాయక నిమజ్జనానికి వచ్చారు. ముగ్గురు కలిసి సముద్రంలో దిగడంతో ఫయాజ్ (22 ) మునిగి అక్కడికక్కడే మృతి చెందాడు, మునిరాజ ఇప్పటివరకు కనిపించలేదు, మూడో యువకుడు గజ ఈతగాలు సహాయంతో వెలికి తీశారు. ఫయాజ్ మృతదేహాన్ని వాకాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగబాబు తెలిపారు.



# అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది..

## - ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** అన్ని దానాల్లో కల్లా అన్నదానం గొప్పదని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. చవితి మూడవరోజు సోమవారం బైరాగి పట్టెడలో వినాయక విగ్రహం వద్ద విశ్రాంతి ఉద్యోగి డిప్యూటీఈవో సత్యనారాయణ రాజు అన్నదానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ముఖ్య అతిథిగా పాల్గొని భక్తులకు అన్నదనం చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదన్నారు. సంపాదించిన దానిలో ఎంతో కొంత వివిధ సేవా కార్యక్రమాలకు ఉపయోగిస్తే అందులో ఉన్న తృప్తి ఎందులోనూ ఉండదన్నారు. ప్రతి ఒక్కరు సేవ దుప్పదం కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ బి.శ్రీధర్ వర్మ, నగర కార్యదర్శి మహేష్ యాదవ్, జనసేన నగర అధ్యక్షుడు రాజారెడ్డి, విశ్రాంతి డిప్యూటీ ఈవో సత్యనారాయణ రాజు, విశ్రాంతి ఉద్యోగులు పాల్గొన్నారు.



# కోలాహలంగా వినాయక నిమజ్జనం

**ఆనందోత్సాహాలతో వినాయక విగ్రహాల తరలింపు : నిమజ్జనంకు తరలివస్తున్న విఘ్ననాధుడు .. విగ్రహాలకు హారతులతో ఘన స్వాగతం**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ఆధ్యాత్మిక తిరుపతి నగరంలో చవితికి తర్వాత మూడో రోజు సోమవారం వినాయక నిమజ్జనం మహోత్సవం కోలాహలంగా సాగింది. దీనికి ముందు వినాయక చవితిని పురస్కరించుకొని శనివారం నగర పురవీధుల్లో మండప నిర్వాహకులు వివిధ రూపాలలో గణేష్ భారీ విగ్రహాలను వినూత్న రీతిలో కొలువు తీర్చి పూజలు నిర్వహించారు. అనంతరం మూడో రోజు సోమవారం సామూహిక నిమజ్జనానికి సన్నిద్ధమయ్యారు. నగరంలో మూడు గంటల నుంచి సామూహిక నిమజ్జనం కోలాహలం మొదలైంది. వినాయక నిమజ్జనం రోజు ఉదయం మండపాలలో నిర్వాహకులు విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రసాదాలు పంపిణీ చేశారు. మధ్యాహ్నాం మండపాల వద్ద భక్తులకు అన్నదానం నిర్వహించారు. యువత కేరింతల కొడుతూ రంగులు చల్లుకున్నారు. అనంతరం నిమజ్జనానికి వినాయక విగ్రహాలను ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేసుకొని రంగులు చల్లుకుని గణపతి బప్పా మోరియా, జై బోలో గణేష్ మహరాజ్ కి జై అంటూ నినాదాలు చేస్తూ యువత నిమజ్జనానికి తరలారు. దీంతో నగరంలో కోలాహలం సందడి నెలకొంది. కరకంబాడి రోడ్డు అమెరికన్ బార్ వద్ద శ్రీవరసిద్ధి వినాయక మహోత్సవ కమిటీ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదిక వద్ద తరలివస్తున్న గణపయ్యలకు కర్పూర హారతులు పట్టి స్వాగతం పలికారు. ప్రత్యేక వాహనాలలో వినాయక ప్రతిమలు వినాయక సాగర్ కు వరకు చేరుకున్నాయి. వినాయక నిమజ్జనానికి పురస్కరించుకుని వివిధ శాఖల ఆధ్వర్యంలో పటిష్ట ఏర్పాట్లు చేపట్టారు. తరలివస్తున్న భారీ విగ్రహాలను క్రేన్ల ద్వారా నిమజ్జనాలు చేపట్టారు. మంగళ వాయిద్యాలు మధ్య డప్పులు దరువులు మధ్య చిందులు వేస్తూ యువతరం వినాయక విగ్రహాలతో ముందుకు సాగింది. గణేష్ శోభాయాత్రలో యువత, పిల్లలు డ్యాన్సులతో హోరెత్తించారు. దీంతో లీలామహల్ సర్కిల్ నుంచి కరకంబాడి మార్గం డీజే బ్యాండులతో ఆ పరిసర ప్రాంతాలు హోరెత్తాయి. నిమజ్జన శోభాయాత్రలో ఆటపాటలతో చిన్న పెద్ద తేడా లేకుండా ఉత్సాహంగా పాల్గొన్నారు. దీంతో చిరునగరం ఆధ్యాత్మిక శోభతో పరిమళాలు వెదజల్లింది. వా వివిధ రూపాలలో కొలువుదీరిన గణేష్ విగ్రహాలను చూసేందుకు ప్రజలతో ఆ మార్గాలు కిక్కిరిసిపోయింది. పోలీసులు ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రత్యేక బలగాల మోహరించి వినాయక నిమజ్జనానికి వరుస క్రమంలో నగరం నుంచి వినాయక సాగర్ సాగనంపారు. అనంతరం వినాయక సాగర్ లో ఏర్పాటుచేసిన నిమజ్జన ఏర్పాటల్లో భాగంగా వరుస క్రమంలో వినాయక భారీ విగ్రహాలను నిమజ్జనం చేశారు. వినాయక సాగర్ వద్ద నిమజ్జనాన్ని తిలకించేందుకు ప్రజలకు ప్రత్యేక వేదిక ఏర్పాటు చేశారు. ప్రత్యేక క్రేన్లు ఏర్పాటు చేసి వరుస క్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్ బందోబస్తు మధ్య ప్రశాంతంగా నిమజ్జన మహోత్సవాన్ని చేపట్టారు.

**నిమజ్జనం ఏర్పాట్లు అభినందనీయం:** పవిత్రమైన వినాయక చవితి తర్వాత కొలువైన విఘ్నేశ్వర ప్రతిమలను నిమజ్జనంలో భాగంగా వినాయక సాగర్ వద్ద వివిధ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ప్రతిష్ట ఏర్పాట్లు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కొనియాడారు. సందర్భంగా వినాయక నిమజ్జనం సందర్భంగా ఉత్సవ కమిటీ వేదిక వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే అక్కడ వినాయక ప్రతిమలకు స్వాగతం పలికి అనంతరం వినాయక సాగర్ కు సతి సమేతంగా చేరుకున్నారు. వినాయక ప్రతిమల నిమజ్జనాన్ని అధికారులతో కలిసి వినాయక సాగర్ లో తెప్పపై పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, నాయకులు నరసింహ యాదవ్, మబ్బు దేవనారాయణ రెడ్డి, ఆర్చి మునికృష్ణ, సామంచి శ్రీనివాస్, భాను ప్రకాష్ రెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి, గుండాల గోపీనాథ్, వెంకట్ రాయల్, రుద్రకోటి సదాశివం, ఎంబీఎస్ మనీ,తో పాటు శ్రీవరసిద్ధి వినాయక మహోత్సవం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కబ్జా కోరల్లో ఏటవాకిలి చెరువు!

## - పంట కాలువలు కబ్జా చేసి కూరగాయసాగు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ఏటవాకిలి పంచాయతీ, దిగువపల్లి చెరువు కబ్జా చేసి కూరగాయ పంటలు సాగు చేస్తున్నారు. గ్రామ పరిధిలోని ప్రభుత్వ భూములను కబ్జా చేసుకుని పంటలు చేసుకుంటున్నారు ఏటవాకిలి చెరువు కింద ఉన్న పంట కాలువలను చదును చేసి పంట పొలాలుగా మార్చేస్తున్నారు ఇప్పటికే గత సంవత్సరం కురిసిన వర్షాలకు వరదలకు అక్కడక్కడ చెరువు కట్టలు తెగిపోయాయి. గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో 2014 సంవత్సరం నుండి 2019 సంవత్సరం వరకు చెరువులు అభివృద్ధి చేసేందుకు నీటిని సామర్థ్యాన్ని పెంచేందుకు నీరు చెట్టు పథకం ప్రవేశపెట్టి కోట్ల రూపాయల రూపాయలు , చెరువుల అభివృద్ధిపై వెచ్చించారు రాష్ట్ర ప్రభుత్వము చెరువుల అభివృద్ధి పైన ప్రత్యేక శ్రద్ధ వహిస్తుంటే



మరో ప్రక్క గ్రామాన్ని చెక్క పెట్టాల్సిననాయకులు చెరువుల భూములను కబ్జా చేసి పంటలు సాగు చేస్తున్న పట్టించుకోవడం లేదు కబ్జాదారులు మాత్రం మమ్మల్ని ఎవరు ఆపేదంటూ దర్జాగా కబ్జా చేస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమాలు గుర్తించి చర్యలు చేపట్టి చెరువులను ఆక్రమం నుండి కాపాడాలని ఆయకట్టు రైతులు కోరారు.

# వీలైనంత త్వరగా నష్టపరహారాన్ని అందించే దిశగా చర్యలు

## - ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, మేజర్‌న్యూస్:** విజయవాడలోని 30వ డివిజన్ (బుడమేరు వాగు,మధ్యకట్ట ఈస్ట్) ముంపుకు గురైన ప్రాంతాలను సోమవారం ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పరిశీలించారు. విజయవాడలోని 30వ డివిజన్ పరిధిలో వరదల వల్ల ముంపుకు గురైన ఇండ్లను ఐఏఎస్ లక్ష్మీషా, అధికారులతో కలిసి పరిశీలించి నష్టపరిహారాన్ని గురించి నోట్ చేసుకొని, ముంపుకు గురైన ప్రజలకు ధైర్యం చెప్పి, అధికారులను వీలైనంత త్వరగా నష్టపరహారాన్ని అందించే దిశగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ సూచించారు.



## మంత్రి లోకేష్‌కు విరాళాల చెక్ అందించిన ఎమ్మెల్యే పాశం



**గూడూరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలు నాయకులు అందించిన విరాళాలను ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి విద్యాశాక మంత్రి నారా లోకేష్‌కు అందచేశారు. సోమవారం ఉదయం విజయవాడ కలెక్టర్ కార్యాయలంలో ఉన్న మంత్రి లోకేష్‌ను కలసిన ఎంఎల్‌ఏ నియోజకవర్గంలో పార్టీ నాయకులు, కార్య కర్తలు అందించిన 38 లక్షల32 వేల441 రూపాయల చెక్‌ను అందచేశారు. అదే విదంగా స్వంత నిధులతో వరద బాధితులకు అవసరమైన బట్టలు, దుప్పట్లు నిత్యావసర సరుకులను అందచేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని కూడ కలసి సంఘీభవం ప్రకటించారు. వరద బాధితుల కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రిని చూసి ప్రతి ఒక్కరూ ఇన్స్పైర్ కావాలన్నారు. నియోజకవర్గంలో ఎవరెవరు ఎంత మొత్తం విరాళాలు అందించింది పూర్తి వివరాలు పార్టీ నాయకత్వానికి అందించినట్లు ఎంఎల్‌ఏ తెలిపారు.

## ఎమ్మెల్యే స్వంత నిధులతో వరదబాధితులకు సహాయం



**గూడూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి తోడుగా తానున్నాంటూ ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్‌కుమార్ సహాయ సామగ్రిని పంపించారు. విజయవాడ వరద బాధితులకు 5,00000 లక్షల రూపాయుల స్వంత నిధులతో ఎంఎల్‌ఏ దుప్పట్ల కొనుగోలు చేసి వాహనం ఏర్పాటు చేసి విజయవాడకు చేర్చే కార్యక్రమంలో భాగంగా వాహనంను పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్ నందు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్,పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రూరల్ మండల పార్టీ అధ్యక్షులు కొండూరు వెంకటేశ్వర్లు రాజు, వాణిజ్య విభాగం ఉపాధ్యాక్షులు సోమిశెట్టి చెంచురామయ్య, దువ్వూరు రవీంద్ర రెడ్డి, మాజీ సర్పంచ్ మనుబోలు కృష్ణయ్య, కాకాని తిరుపాల్, బెజవాడ అమరేంద్ర, యువత వేముల సునీల్, అరుణ్ కుమార్, సుమన్ , టిఎన్ఎస్ఎఫ్ సభ్యులు అసనాపురం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఇసుకపై సబ్ కలెక్టర్‌కు వినతి



**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్ :** ఇసుక అందుబాటులో లేక భవన నిర్మాణ కార్మికులు పడుతున్న అవస్థలను సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనాకు సిఐటియు ప్రజా సంఘాల నాయకులు కలిసి వినతి పత్రం అందచేశారు. ఉచిత ఇసుక విధానం ప్రభుత్వం అమలు చేయకపోవడంతో భవన నిర్మాణ సంఘంలో పని చేస్తున్న కార్మికులు మూడు నెలలు నుండి పనులు లేక అల్లాడుతూ కుటుంబాలు పస్తులతో రోజుల నెట్టుకొస్తున్నారని పేర్కొన్నారు. ఇతర ప్రాంతాల్లో ఇసుక అందుబాటులో ఉందని ఒక్క గూడూరు డివిజన్‌లో మాత్రం ఉచిత ఇసుక విధానం అమలు చేయటం లేదని సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందిస్తూ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని హామి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం సీనియర్ నాయకులు పుట్టా శంకరయ్య, సేలం శేఖరాచారి, శాఖ కార్యదర్శి జోగి శివకుమార్, బివి రమణయ్య, యస్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ వైవిరామిరెడ్డికి సత్కారం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అఖిల భారత రాష్ట్రీయ సైక్సిక్ మహాసంగ్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు ప్రొఫెసర్ వైవి రామిరెడ్డిని ఏబిఆర్ఎస్ఎం సభ్యులు డాక్టర్ ఎన్ బాలసుబ్రమణ్యం ఘనంగా సన్మానించారు. ఇటీవల విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న అధ్యాపకుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్యా మండలి దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించడంతో సోమవారం ఎస్వీయూలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా శాలువతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

## శివయ్య అన్నదానానికి విరాళం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో నిత్యం జరుగుతున్న అన్నదాన పథకానికి స్థానిక వాస్తవ్యులు, భక్తుడు రాజేష్ కొఠారి రూ. 1,26,000 శ్రీముత్యాలమ్మకు వెండి చెంబు శ్రీ మేధా గురుదక్షిణామూర్తి స్వామివారికి గంధపు గిన్నె, నిత్య అన్నదానం పథకానికి దేవస్థానం డిప్యూటీ ఈవో ఎన్ ఆర్ కృష్ణారెడ్డికి విరాళంగా అందజేశారు.

## భక్తులకు అన్నదానం




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిలో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మూడవరోజు సోమవారం నిమజ్జనం సందర్భంగా రెడ్డి అండ్ రెడ్డి కాలనీలో తిరుపతి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకు మాజీ డైరెక్టర్, టిడిపి నేత పి. భువన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో 500 మంది భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భగా భువన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వినాయక చవితిని పురస్కరించుకొని నగరంలోని అన్ని డివిజన్ లలో వినాయక విగ్రహ మండపాలను ప్రతిష్టించి భక్తిశ్రద్ధలతో పూజించి భక్తులకు అన్నప్రసాదాలు వితరణ చేస్తున్నట్లు తెలిపారు. బిజెపి నాయకులు నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా తిరుపతి నగరంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకున్నదన్నారు. యువత పెద్దలు పిల్లలు వినాయక విగ్రహాలను భక్తిశ్రద్ధలతో పూజించడం నిమజ్జనానికి విగ్రహాలను తరలించేందుకు సిద్ధమయ్యారని తెలిపారు. వరసిద్ధి వినాయక మహోత్సవ కమిటీ, తిరుపతి పోలీసు ఉన్నతాధికారుల సూచనలు సలహాలను తూచా తప్పకుండా పాటిస్తూ మద్యం సేవించకుండా టపాకాయలు కాల్చకుండా భక్తిశ్రద్ధలతో రూట్ మ్యాప్ ప్రకారం సకాలంలో వినాయక సాగర్ కు చేరుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ సురేష్ వెంకట, ప్రసాద్ మహేష్, షణ్ముగం, ప్రసన్న, జయ కుమార్, ఖాదర్ పాల్గొన్నారు.

## వైభవంగా వినాయక చవితి ఉత్సవాలు

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలో సూళ్లూరు నాగరాజు పురం వీధిలో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం గణనాధునికి భక్తి శ్రద్ధతో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకొనుటకు వచ్చే వారికి ప్రసాదాలు అందజేస్తున్నారు. ఈ



కార్యక్రమం 8వ వార్డు కౌన్సిలర్, టిడిపి నాయకుడు వెంకటస్వామి, చెంగయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. నాగరాజు పురం వీధి మొత్తం విద్యుత్ అలంకరణతో కలకలలాడుతుంది. ప్రతిరోజూ వివిధ సాంస్కృత కార్యక్రమాలతో ప్రజలను ఆకట్టుకుంటున్నారు. ఇక్కడ ఉన్న విగ్రహానికి పూజలు నిర్వహించుకునేందుకు తెలుగుదేశం పార్టీ నాయకులు లాయర్ సుధాకర్ రెడ్డి ఆకుతోట రమేష్ పచ్చవ మాధవ నాయుడు, టిడిపి కార్యకర్తలు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. వీరిని నాగరాజు పురం గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఆహ్వానించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాలతో సత్కరించారు. నేడు మంగళవారం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం, బుధవారం మధ్యాహ్నం నాలుగు గంటలకు ఉట్టి కార్యక్రమం సాయంకాలం గ్రామోత్సవం నిమజ్జనం కార్యక్రమం ఉంటుందని కమిటీ సభ్యులు తెలిపారు. అధిక సంఖ్యంలో భక్తులు పాల్గొని విఘ్నేశరుని కృపాకటాక్షములకు పాత్రులు కాగలరని కౌన్సిలర్ వెంకటస్వామి తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలు

**తడ, మేజర్‌న్యూస్:** మండలంలో వినాయక చవితి ఉత్సవాలను ప్రజలు ఘనంగా జరుపుకుంటున్నారు. సోమవారం అన్ని మండపాల్లో వినాయక ప్రతిమలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహిస్తున్నారు. మూడో రోజు కొన్నిచోట్ల నిమగ్నం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై కే కొండప్ప నాయుడు తన సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. కొన్ని ప్రాంతాల్లో ఇంకా నిమజ్జనం కానందున్న అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఎస్సై తన సిబ్బందితో కమిటీ సభ్యులకు తగు సూచనలు ఇస్తున్నారు. దీంతో మండలంలో ఉన్న గ్రామంలో ప్రజలు ప్రశాంతంగా వినాయక చవితి



ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.

**కాదలూరులో:** మండలంలోని కాదలూరు గ్రామం నందు వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా కాదలూరు మాజీ సర్పంచ్ వేలూరు చంద్రయ్య విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్ద వేలూరు శేషయ్య, వేలూరు పెద్దయ్య స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాదలూరు యూత్ వేలూరు మధు శేఖర్, వేలూరు చంద్రహాస్ వేలూరు శివ, రోహిత్, రాజశేఖర్, రాహుల్, తేజ, గ్రామస్తులు అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు.



## రాజులపాలెం ఎస్టీ కాలనీ పిల్లలుకు దుస్తులు పంపిణీ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** యువనేస్తం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పేడు మండలం రాజులపాలెం ఎస్టీ కాలనీ పిల్లలకు వినాయక చవితి సంబరాలలో భాగంగా యువనేస్తం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు వినోద్ చేతుల మీదుగా బట్టలు పంపిణీ చేసినట్లు యువనేస్తం అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మధురాంతకం మునిశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా వినోద్ మాట్లాడుతూ గిరిజన పిల్లలు బాగా చదువుకుంటేనే ఎస్టీ కాలనీలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. గిరిజనుల అభివృద్ధికి యువనేస్తం అసోసియేషన్ దాతల సహాయంతో కృషి చేస్తుందని తెలిపారు. గిరిజన కాలనీలలో మార్పు రావడానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువనేస్తం అసోసియేషన్ మండల కో ఆర్డినేటర్ అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రసన్న విద్యా గణపతి స్వామి కుంభాభిషేకం



**పలమనేరు, మేజర్‌న్యూస్ :** రూరల్ మండలంలోని కొల మాసనపల్లి గ్రామంలో వెలసియుండు ప్రసన్న విద్యా గణపతి ఆలయంలో వినాయక చవితి వేడుకల్లో భాగంగా 3వ రోజులు ఘనంగా పూజల నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటి రోజు స్వామివారికి పంచామృత అభిషేకాలను నిర్వహించి కలసస్థాపన చేశారు. అనంతరం రెండవ రోజు స్వామివారి ఆలయంలో గిరిజా కళ్యాణం రుద్ర హోమం, నామ సంకీర్తనలు నిర్వహించారు. అనంతరం లఘు పూర్ణాహుతితో పూజలు నిర్వ హించి ఆపై సోమవారం ఉద యం పూర్ణాహుతి కావించి కలశాలతో గ్రామోత్సవం నిర్వ హించారు. ఆనంతరం కలిశాలలోని పవిత్ర జలాలను ఆలయ శిఖరంపై, గర్భాలయంలోని ప్రసన్న విద్యా గణపతికి సహస్ర ధార కలశాభిషేకం నిర్వహించారు. ఆ పై భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ పూజా కార్యక్రమాలను కొలమాసనపల్లి గ్రామ అర్చకులు శ్రీనివాసమూర్తి, పట్టాభి రామమూర్తి, సహోదరులు ఆలయ కమిటీ రాజరత్నం శెట్టి, చంద్రశేఖర్ శెట్టి,శంకర్ నారాయణ శెట్టి,ధర్మకర్త శ్రీధర్ శెట్టి, గ్రామస్తులు వైభవంగానిర్వహించారు. అనంతరం శ్రీ ప్రసన్న విద్యా గణపతి స్వామివారిని గజ వాహనంపై కొలువు తీర్చి కొలమాసనపల్లి గ్రామంలో గ్రామోత్సవం నిర్వహించారు.





## శ్రీ వరసిద్ధ వినాయక స్వామి ఆలయంలో అన్నదానం

**తిరుపతికల్చరల్, మేజర్‌న్యూస్:** పట్టణంలోని 33వ వార్డుకు సంబంధించిన మారుతి నగర్ కొర్లగుంటలో వెలిసిన శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో సోమవారం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే ఉట్టి కొట్టడం స్వామివారి లడ్డును వేలం వేయడం రాత్రి స్వామివారిని పురవీధుల్లో ఊరికి వస్తూ నిమజ్జనం కార్యక్రమం నిర్వహించారు. లడ్డు వేలం పాటలో శ్రీనాథ్ దీప దంపతులు 27 వేలకి వాడుకున్నారుజరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ భక్తులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ విజ్ఞేశ్వర కల్చర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టారు బుజ్జి స్వామి పి గోపాలయ్య మునుస్వామి రెడ్డి, కే గోవిందం, ఈ జగనాదం, ఆర్ రవి, మేస్త్రి రవి కె మురళి, పి మహేష్ అను, దీపు, రామచంద్ర, లక్ష్మీనారాయణ, సురేషు ,దీప తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితుల సహాయార్థం మంత్రి లోకేష్‌కు రూ.10 లక్షల చెక్కు పంపిణీ



**తిరుపతిరూరల్, మేజర్‌న్యూస్:** విజయవాడ వరద బాధితుల సహాయార్థం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి పదిలక్షల రూపాయల చెక్కును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌లను విజయవాడలో కలిసి చెక్కును అందజేయడం జరిగింది.

## విరుపాక్షిపురంలో అన్నదానం



**తొట్టంబేడు, మేజర్ న్యూస్:** మండలంలోని గుండెలు గుంట పంచాయతీ విరుపాక్షిపురం గ్రామంలో వినాయక స్వామి నిమజ్జనంలో తొట్టంబేడు మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు నెలబల్లి సునీల్. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తొండు గంగయ్య, యూత్ లీడర్ తొండు శ్రావణ్, తొండు రమేష్, తొండు రాజా, తొండు హరి, తొండు కాలయ్య, పాపయ్య, తొండు తిరుపాలయ్య, తదితరులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పేద టైలర్లను ఆదుకోండి



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** పట్టణంలో చాలామంది నిరుపేద టైలర్స్ కి ఇంటి స్థలం లేదని నిరుపేద టైలర్స్‌కి ఇంటి స్థలం ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని శ్రీకాళహస్తి టైలర్ పాండు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టైలర్స్ కాలనీలో ప్రతి టైలర్స్‌కి సొంత ఇల్లులు ఉన్నాయి. కానీ చాలామంది శ్రీకాళహస్తి పట్టణంలో పేద టైలర్‌లకు సొంత ఇంటి స్థలం లేదు. పేద టైలర్లు ఎన్నో సంవత్సరాలుగా కూలి పని చేసుకుంటూ ఎన్నో కష్టాలు అనుభవిస్తూ తన కుటుంబాన్ని నడుపుకుంటున్నరు. పేద టైలర్లు అందరికీ ఒక సొంత ఇల్లు ఇవ్వాలి అని ప్రభుత్వం నిర్ణయిస్తే ఆనిర్ణయం ప్రకారం ఇప్పుడు శ్రీకాళహస్తి టైలర్స్ కాలనీలో పేదవారికి అవకాశం లేదు. చాలామందికి టైలర్స్ కాలనీలో ఒకే కుటుంబంలో రెండు ప్లాట్లు ఉన్నాయి. కనుక శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి స్పందించి నిరుపేద టైలర్స్‌కి న్యాయం చేయాలని కోరారు.

## రైతు భరోసా కేంద్రాన్ని తనిఖీ చేసిన ఏఓ



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలంలోని సిడి కండిగ పంచాయతీలో ఉన్న రైతు భరోసా కేంద్రాన్ని వ్యవసాయ శాఖ అధికారిని హేమలత సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో రికార్డులు పరిశీలించి రైతులకు సలహా సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈఓ గాయత్రి రైతులు రైతు భరోసా సిబ్బంది పాల్గొన్నారు.

## మామిడిలో కొమ్మలు కత్తిరించండి



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని నెతకుప్పం గ్రామ పంచాయతీ లో మామిడి రైతులకు ఉద్యాన శాఖ అధికారి జి.సునీల్ కొమ్మల, కత్తిరింపులు మీద తదుపరి సస్య రక్షణ మీద అవగాహన కల్పించారు, కొమ్మల కత్తిరింపులు చేపట్టడం వలన సూర్య రస్మి బాగా సోకి తేనె మంచు పురుగు బంక కారడం ఇతర చీడ పీడలు తగ్గుతాయి అని సూచించారు,కొమ్మ కత్తిరింపులు తర్వాత లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి అని సూచించారు,ఇతర వివరాలకు దగ్గర లో ఉన్న రైతు సేవా కేంద్రన్ని సంప్రదించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు భరత్, 25 మంది రైతులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణ, శాంతి భద్రతలకు సీసీ కెమెరాలు దోహదపడుతాయి

## -సిఐ జి.టీ నాయుడు



**కుప్పం, మేజర్‌న్యూస్:** నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని, నేరాలను కట్టడి చేయవచ్చని అర్బన్ సీఐ జీటీ నాయుడు అన్నారు. సోమవారం కుప్పం పట్టణంలో మర్చంట్ అసోసియేషన్, ఆర్ఎస్ పెట్ వారితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐ జిటి నాయుడు మాట్లాడుతూ నేరాల నియంత్రణ, శాంతి భద్రతలు కాపాడేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. పట్టణంలోని దుకాణ దారులు, ప్రజలు ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అదుపు చేయవచ్చని, దొంగతనాలు నివారించేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు తదితర ఘటనలు జరిగిన పరిస్థితుల్లో సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించి పట్టుకోవడానికి పోలీసులకు మూడో నేత్రంగా ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు జిమ్ దాము, జాకీర్, సోమశేఖర్, టిడిపి నేతలు ఆర్ఆర్ రవి మంజునాథ్ ఉమాపతి జాలు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్స్ కార్యాలయంలో ఉచిత కంటి పరీక్షలు

**పలమనేరు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ కార్యాలయంలో సోమవారం ఉదయం డాక్టర్ అగర్వాల్ వారిచే ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెన్షనర్స్ సంఘం అధ్యక్షులు రత్నారెడ్డి సహకారంతో నిర్వహించారు. ఇందులో డాక్టర్లు వంశీధర్ రెడ్డి, ఇమ్మానియేల్ రాజ్, కావ్య శేఖర్ షేక్ కుల్‌సుమ్ ఈ ఉచిత కంటి పరీక్షలో పెన్షనర్స్ వారి కుటుంబ సభ్యులు 80 మంది నిర్వహించుకున్నారు. వారికి తగిన సూచనలు సలహాలు ఇచ్చి కంటి



ఆపరేషన్లు చేయించుకోవచ్చునన్నారు. అలాగే ఐసిఐసిఐ బ్యాంక్ మేనేజర్ ఆనంద్ వారి బృందం కూడా సీనియర్ సిటిజనులకు ప్రత్యేక సౌకర్యాలు కలుగజేస్తామని డిపాజిట్ పై అత్యధిక వడ్డీతో బాటు మీ పిల్లల చదువుల విషయంలోనూ విదేశాలలో చదువుకునే పిల్లలకు సులభంగా రుణ సౌకర్యాలు కలుగజేస్తామని తెలిపారు. డిపాజిట్ బ్యాంకింగ్ సిస్టమ్ కల్పించి జీరో బ్యాలెన్స్‌తో బ్యాంకు ఖాతాలుఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం అధ్యక్షులు రత్నారెడ్డి మాట్లాడుతూ... ఉభయ తెలుగు రాష్ట్రాల్లో తుపాను వలన అధిక నష్టం జరిగిందనితెలిపారు. తుపాను వలన ఎంతోమంది నిరాసులైన వారు చాలామంది మరణించారనివారి ఆత్మకు శాంతి కలగాలని దేవుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గురుమూర్తి, విజయకుమార్ రెడ్డి, దవనముని, శేఖర్,విజయ్ కుమార్, సిద్ధ మనోహర్, పాపయ్య, పురుషోత్తం, మురళీధర్, కస్తూరి, శ్రీనివాసులు, భూపతి, రాజన్న, పాండురంగయ్య, సూర్యనారాయణ రెడ్డి, సుబ్బన్న, నాగప్ప, దొరస్వామి, జైపాల్, ఉమాపతి, మాసలమణి, గోవిందరాజులు, సుబ్రహ్మణ్యం, కుమార స్వామి, ధర్మయ్య, ఖాదర్, తదితరులు పాల్గొన్నారు.

# స్విమ్స్ ఆధ్వర్యంలో క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రారంభం



**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్:** స్విమ్స్, శ్రీ బాలాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ ఆధ్వర్యంలో దొరవారిసత్రం పిహెచ్‌సి పరిధిలో ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు ప్రారంభమైనట్టు వైద్యాధికారి డాక్టర్ వి.చైతన్య సోమవారం తెలిపారు.ఇందులో భాగంగా పూలతోట గ్రామ సచివాలయంలో సోమవారం ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ వి.చైతన్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతోందన్నారు. ఇందులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు,మహిళలకు రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ క్యాంపునకు విశేషంగా ప్రజలు విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారని వివరించారు. దొరవారిసత్రం పిహెచ్ సి పరిధిలో ఈ నెల 11న తనియాలి, 13న ఉచ్చూరు, 18న నెలబల్లి, 20న కొత్తపల్లి, 23న పోలిరెడ్డిపాడు, 25న ఏకొల్లు, 27న వేసుంబాకలో క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపులు జరుగుతాయన తెలియజేశారు. ఈ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్విమ్స్ శ్రీ బాలాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ డి.పద్మావతి, సర్పంచులు ప్రమీల, మణి, పంచాయతీ కార్యదర్శులు మధు, మౌనిక, నర్సింగ్ సిబ్బంది, స్థానిక వైద్య సిబ్బంది, ఎంఎల్‌హెచ్‌పి, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ముగిసిన చవితి వేడుకలు



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** 2024 వ సంవత్సరం వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా పెళ్లకూరు మండల వ్యాప్తంగా వాడవాడల 24 పంచాయతీలోని అన్ని గ్రామాల్లో వినాయక చవితి వేడుకలు నేటితో కొంతమేరకు ఘనంగా ముగిసాయి.మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రతి ఇంటివారు సకుటుంబ సమేతంగా ఏకదంతునికి ప్రీతికరమైన ఉండ్రాళ్ళు,గుగిల్లు,కుడుములు, పులిహోర నైవేద్యంగా సమర్పించి స్వామి వారి కృపాకటాక్షములు అందుకున్నారు.అన్ని గ్రామంలో యువత,చిన్నారులు అంతా కలిసి ఒకరికొకరు రంగులు కొట్టుకుంటూ కొలాహలంగా ఉట్టి కార్యక్రమం, జారుడు కొయ్య లాంటి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.మండల వ్యాప్తంగా వాడ వాడల జరిగిన వేడుకల్లో భాగంగా చెంబేడు పంచాయతీ నందు గణేష్ చతుర్థి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.వినాయకుని ఊరేగింపుకు కేరళ డ్రమ్స్,తీన్మార్ లైటింగ్ డీజే వంటి పెద్ద పెద్ద వాటిని ఉపయోగించి యువత ఉత్సాహంతో పలురకమైన నృత్యాలు చేస్తూ సంతోషకరమైన వాతావరణంలో స్వామి వారిని అంగరంగ వైభవంగా గ్రామంలో ఊరేగింపు చేశారు.అదేవిదంగా ముమ్మారెడ్డి గుంట పంచాయతి నందు స్థానికులు మట్టిపాటి చెంగయ్య భక్తులకు అన్నదాన కార్యక్రమం చేసారు.వినాయక ఉత్సవాలకు స్థానిక ఎస్సై కె.శ్రీకాంత్ మండలంలో ఎక్కడ అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు గానే చర్యలు చేపట్టి వినాయక చవితి వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా ముందుకు తీసుకెళ్లారు.

## భక్తులకు కార్పొరేటర్ కుమారి అన్నదానం

**తిరుపతి కల్చరల్, మేజర్‌న్యూస్:** ఆదిదేవుడుగా శ్రీ గణపతి ఉత్సవాల సందర్భంగా తిరుపతి కార్పొరేషన్ పరిధిలోని 33 వ వార్డులో అశోక్ నగర్‌లో వెలసిన శ్రీ గణపతి ఉత్సవాల సందర్భంగా కార్పొరేటర్ డి కుమారి శివప్రసాద్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శ్రీ గణపతిని పూజించి ఏ పని తలపెట్టిన విజయం సాధించగలరని ఆమె వివరించారు. భక్తులకు అన్నదానం అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అశోక్ నగర్ యూత్ అసోసియేషన్ తరపున యువరాజు బిఎస్ రెడ్డి హేమారెడ్డి, శ్రీనివాసులు, లవ్లీ వెంకటేష్, సూరిబాబు, పురుషోత్తం, ఎల్ వెంకటేశ్వర్లు, విజయ్, ఉదయ్, రామకృష్ణ, రవి రెడ్డి, రమేష్, మనీ, తదితరులు పాల్గొన్నారు.



# సేవ చేయడంలో తృప్తి ఉంది.. చీర్ల కిరణ్

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** చిన్న నాటి నుండి సేవే పరమావిధిగా నడుచుకోవడం అలవరిచిన తల్లిదండ్రులు నాకు అదే ధ్యాస రావటం తల్లిదండ్రులు ఇచ్చిన గొప్ప మనసుగా నేను భావిస్తూ సేవ చేయడంలో ముందుండడం నేర్చుకున్నాను. చీర్ల కిరణ్‌గా నా పేరు అందరికీ తెలిసిందే. చీర్ల కిరణ్ ఉంటే సంఘం బాగుపడుతుందనేది టీటీడీలో పలువురి అభిప్రాయం. నాకు దగ్గరగా ఉంటున్న వారిలో నమ్మకం. టీటీడీలో జరగనున్న ఎన్నికల్లోను పోటీకి పలువురు నన్ను ముందుండి నడిపిస్తున్న విధానమే ఆనందంగా ఉంది. సేవ చేయాలన్న ఉత్సాహం అదే విధంగా ఉంటున్నది. నేను ఇప్పటికీ ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించటంజరుగుతున్నది. ఉద్యోగరీత్యా తిరుమల తిరుపతి దేవస్థానంలో ఉండటంతో పాటు టీటీడీలో ఉన్న అతిపెద్ద మాట ధర్మో రక్షిత రక్షిత అనే పలుకులు నిత్యం వినబడుతుండటంతో మరింత ఉత్సాహాన్ని ఇచ్చింది. అదేధ్యాసగా ఎన్నో సేవా కార్యక్రమాలను తల్లిదండ్రుల నుండి అలవర్చుకున్నాను. అదే నేడూ నన్ను నడిపిస్తూ ఎందరో హృదయాలకు హత్తుకునేలా చేస్తున్నది. నాతోటి టీటీడీ ఉంటున్న తోటి ఉద్యోగస్తులతో కలిసి మేమంతా ఒక సంఘంగా ఏర్పడి పలు కార్యక్రమాలను నిర్వహించటం మాకు ఎంతో గర్వకారణంగా



ఉంది. నాకు చిన్ననాటి నుండే చదువుతో పాటు క్రీడల్లోనూ మంచి ప్రావీణ్యం ఉండటంతో క్రీడల్లోనూ రాణించడం మరింత ఆనందాన్ని ఇచ్చింది. ఒకపక్క సేవా కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ మరొక పక్క క్రీడల్లోనూ ఘనాపాటి అనిపించుకోవడానికి ప్రయత్నిస్తున్నాను. క్రికెట్ ఆట అంటే మక్కువతో ఆ ఆట అంటే మంచి ఉత్సాహం ఉండటంతో రంజీ ట్రోఫీ, జిల్లా తరఫున రాష్ట్రం తరపున క్రికెట్ ఆటలో ప్రావిణ్యతను సంచరించుకున్నాను. క్రికెట్ టీం లీడర్ గా ఉంటూ ఎన్నో విజయాలను సాధించాను. అలాగే నాతో కలిసి ఆడినటువంటి పలువురు దేశీయ క్రికెట్లోనూ ఆడుతూ మంచి పేరు తెచ్చుకున్నారు. ఇప్పటికీ ఆడుతున్నారు. క్రికెట్లో నేను టీం లీడర్‌గా ఉంటూ ప్రోత్సహించడంతో నా ఆట నాతో కలిసి ఆడడానికి పలువురు ఉత్సాహాన్ని చూపేవారు. పలుమార్లు సేవా కార్యక్రమాలు చేసిన ముఖ్యంగా కరోనా సమయంలో పలువురి దగ్గరికే వెళ్లి సమీపంగా ఉండి సహాయం చేయటంతో ఎంతో తృప్తినిచ్చింది. కరోనా వేళ తెలిసిందే ఎలాంటి విపత్తులో ప్రజలు ఉంటున్నారో అన్నది. అయినా ఏమాత్రం లెక్కచేయకుండా ఎన్నో ఆటంకాలు ఎదురైనప్పటికీ కుటుంబంలో ఒకపక్క భయంకరమైన కరోనా ఉందని వారించినా ఎక్కడ తిరగవద్దు అంటూ చెబుతున్నా అవి ఏవీ లెక్కచేయకుండా సేవ చేయాలనే చిత్తశుద్ధితో సేవ చేయడం జరిగింది. అంతే కాకుండా టీటీడీలో పలు రకాలైనటువంటి సేవలో ఉండడానికి నేను ఎన్నికల్లో పోటీ చేసి టీటీడీ ద్వారా నిర్వహిస్తున్నటువంటి బ్యాంకులో కానీ, పలు యూనియన్ సంస్థల్లో పోటీలో గెలవడం ద్వారా మరింత దగ్గరగా సేవ చేయడానికి అవకాశం ఉంటుందని ఆశిస్తున్నాను. ఈ సంవత్సరం కూడా జరగనున్న ఎన్నికల్లో పోటీలో ఉండటం ఉండటానికి ప్రధానంగా నన్ను వెన్ను తట్టి నాతోటి ప్రోత్సహిస్తున్న ఉద్యోగస్తులు సీనియర్లు పలువురు మీరు ఉంటే బాగుంటుంది అని ప్రోత్సహించడమే నాకు ఆనందాన్ని ఇస్తుంది ఈసారి కూడా ఎన్నికల్లో గెలిచి తప్పక మరింత మందికి సేవ చేయడానికి ఏడు కొండల వాడి దయ ఉంటుందని ఆశిస్తున్నాను.

# వరద ప్రభావిత ప్రాంతాలలో ఎమ్మెల్యేతో కలిసి పర్యటించిన కిషోర్ నాయుడు

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** బుడమేరు వరద ప్రభావిత ప్రాంతాల్లో గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్‌తో కలిసి ఆ పార్టీ చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు సోమవారం పర్యటించినట్లు తెలిపారు. సోమవారం మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గంలోని ఆయా మండలాలకు చెందిన ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థలు, పెద్దలు, దాతల ద్వార సేకరించిన 38 లక్షల 32 వేల 441 రూపాయల మొత్తాన్ని శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ విద్యాశాఖామాత్యులు నారాలోకేష్‌కు అందజేశామన్నారు. విజయవాడ కలెక్టర్ కార్యాలయంలో ఆర్థిక సాయం అందించిన దాతల పేర్లు, వివరాలను కూడా లోకేష్ బాబుకు అందజేశామన్నారు. వరద బాధితులకు మేము సైతం తోడుగా అంటూ నిలిచిన నియోజకవర్గం ప్రజలకు లోకేష్ బాబు ధన్యవాదాలు తెలియజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సాంస్కృతిక విభాగం ప్రధాన కార్యదర్శి ఈశంశెట్టి నటశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# భగవంతుడి సేవే పరమావధిగా తిరుమలనంబి కైంకర్యం

## శ్రీవణ్ శఠగోప రంగనాథ యతీంద్ర మహాదేశికన్ స్వామి

**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీవారికి తీర్థ కైకర్యం చేసిన తిరుమల ప్రథమ పౌరుడు తిరుమలనంబి. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఈఓ సిహెచ్ వెంకయ్య చౌదరి పాల్గొన్నారు. భగవంతుడి సేవే పరమావధిగా భావించి తిరుమలనంబి జీవితం మొత్తాన్ని శ్రీవారి కైంకర్యానికి అంకితం చేశారని శ్రీవణ్ శఠగోప రంగనాథ యతీంద్ర మహాదేశికన్ స్వామి అన్నారు.



ప్రముఖ వైష్ణవాచార్యులు తిరుమలనంబి 1051వ అవతార మహోత్సవం సోమవారం తిరుమలలోని దక్షిణ మాడ వీధిలో గల తిరుమలనంబి ఆలయంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన శ్రీమాన్ శ్రీవణ్ శఠగోప రంగనాథ యతీంద్ర మహాదేశికన్ స్వామి అనుగ్రహభాషణం చేస్తూ, తిరుమలనంబి తన తాత అయిన యమునాచార్యుల ఆజ్ఞతో తిరుమలకు వచ్చి పాపవినాశనం తీర్థం నుండి ప్రతిరోజూ జలాన్ని తీసుకువచ్చి శ్రీవారిని అభిషేకించేవారన్నారు. వృద్ధాప్యంలో కూడా పాపనాశనం తీర్థం నుండి తీసుకువస్తునప్పుడు స్వామివారు జాలిపడి అంజనాద్రిలో ఉద్భవింపచేసిన ఆకాశగంగ తీర్థంతో అభిషేకం చేయవలసిందిగా ఆజ్ఞాపించినట్లు పురాణాల ద్వారా తెలుస్తోందన్నారు. సాక్షాత్తు భగవంతుడు ఉపదేశించిన భగవద్గీతలోని 700 శ్లోకాలను సంగ్రహించి యమునాచార్యులు 32శ్లోకాలతో గీతార్థ సంగ్రహం పేరుతో గ్రంథం రచించారని చెప్పారు. ఈ శ్లోకాలు బ్రహ్మవిద్యతో సమానమైనవని కొనియాడారు. అనంతరం టీటీడీ అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి మాట్లాడుతూ శ్రీవేంకటేశ్వరస్వామివారికి తీర్థ కైకర్యం చేసిన తిరుమల ప్రథమ పౌరుడు తిరుమల నంబి అని అన్నారు. శ్రీవారి కైంకర్యాలు చేసేందుకు తిరుమలనంబి 973వ సంవత్సరంలో తిరుమలకు చేరుకున్నారని తెలిపారు. తిరుమలనంబి స్వామివారికి పుష్ప కైంకర్యం, మంత్రపుష్ప కైంకర్యం, వేదపారాయణ కైకర్యం, ఇతర కైంకర్యాలను చేస్తూ తిరుమలలో ఉంటూ అపరభక్తుడిగా నిలిచాడని చెప్పారు. శ్రీవారి వైభవాన్ని నలుదిశలా చాటడానికి కృషి చేసిన పరమ భక్తుల జన్మదినాల సందర్భంగా ప్రతి సంవత్సరం వారి పేరుపై ఉన్న ఉప ఆలయాల్లో వార్షికోత్సవాలు టీటీడీ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. అనంతరం ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు, కర్నాటక, కేరళ రాష్ట్రాల నుండి విచ్చేసిన 16 మంది ప్రముఖ పండితులు శరణాగతి తత్వాన్ని గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ధార్మిక ప్రాజెక్టుల ప్రోగ్రాం అధికారి రాజగోపాల్, ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు ప్రోగ్రాం అధికారి పురుషోత్తం, తిరుమలనంబి వంశీకులు తాతాచార్య కృష్ణమూర్తి, సి.రంగనాథన్, ఇతర అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.



# గణపర్తి కిషోర్ నాయుడుకి రాష్ట్రస్థాయి ఉన్నత పదవి

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడుకు రాష్ట్రస్థాయి ఉన్నత పదవికి చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు



విశ్వసనీయ సమాచారం. బుడమేరు బాధితులకు వరద సహాయం అందించేందుకు గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్‌తో కలిసి విజయవాడకు వెళ్లిన కిషోర్ నాయుడును ఆప్యాయంగా పలకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం ఉంటుందని భరోసా ఇచ్చినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం అందింది. దశాబ్ద కాలం పాటు పార్టీ కోసం మండల అధ్యక్షులుగా పనిచేసిన గణపర్తి కుటుంబ యువ కిశోరం ఐదేళ్ల వైకాపా పాలనలో అవమానాలు, నిర్బంధాలు ఎదుర్కొన్నారు. కిషోర్ నాయుడు పడ్డ శ్రమకు ప్రతిఫలంగా రాష్ట్రస్థాయి ఉన్నత పదవి దక్కనుంది. విజయవాడ బుడమేరు వరద బాధితులకు చిట్టమూరు మండలం నుండి విరివిగా నగదు రూపంలో సహాయ, సహకారాలు అందించడంపై కూడా కిషోర్ నాయుడును అభినందించి, రాష్ట్రస్థాయి ఉన్నత పదవిపై భరోసా ఇచ్చినట్లు కూడా తెలిసింది.



జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116



## బహుదూర్ పేటలో అన్నదానం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని బహదూర్ పేట రాతిపనివారి వీధి వినాయక చవితి సంధర్బంగా వరసిద్ది వినాయకుడు ఉత్సవ మూర్తికీ సోమవారం 3 వరోజు విశేష పూజలు జరిపి అన్నదానం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణం తెలుగుదేశం నేత యం.సుబ్బయ్య. స్థానిక భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా గణపతి హెూమం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలో వినాయక చవితి మూడవ రోజు సందర్భంగా సోమవారం తెలుగుదేశం పార్టీ పట్టణం నాయకులు నాగమల్లి దుర్గా ప్రసాద్. వినయ్ ఆధ్వర్యంలో గణపతి హెూమం, అన్నదానం జరిగింది. ఈ కార్యక్రమలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు. కన్నలి ప్రతాప్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ఎస్ఐని కలిసిన ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు



**ఓజిలి,మేజర్ న్యూస్:** ఇటీవల నూతనంగా ఓజిలి ఎస్సైగా బాధ్యతలు స్వీకరించినఎస్ఐ కె. స్వప్నని ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ముసులూరు శ్రీనివాసులు మంగళవారం పోలీస్ స్టేషన్లో ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఓజిలి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ముసులూరు శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవలు అందించాలని కోరారు. పేదవారికి, సామాన్య ప్రజలకు పోలిస్ స్టేషన్‌లో న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ పేద ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. అప్పుడే పోలీసు వ్యవస్థ మీద ప్రజలకు గౌరవం పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు వెంకటేష్,తెలుగుదేశం పార్టీ నాయకులు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**- జడ్పిటిసీ గుంటమడుగు రవీంద్ర రాజు**

**ఓజిలి, మేజర్ న్యూస్:** సకల విఘ్నాలు తొలగించే ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మండల ప్రజలందరూ, గ్రామ ప్రజలందరూ సంతోషంగా జీవించాలని జడ్పిటిసి గుంటమడుగు రవీంద్ర రాజు అన్నారు. మండలం లోని ఆరిమేను పాడు గ్రామంలో వెలసీయున్న వినాయకుని దేవస్థానం ఆలయం వద్ద ఏర్పాటుచేసిన గణేష్ మండపంలో సోమవారం విఘ్నేశ్వరుడిని జడ్పిటిసి, వారి కుటుంబ సభ్యులు, వైకాపా నాయకులు గుంటమడుగు మధుసూదన్ రాజు గ్రామ ప్రజలతో కలిసి దర్శించుకున్నారు. నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజా ప్రతినిధులు, అధికారులు, రైతులు, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరిమేనుపాడు గ్రామప్రజలకు, మండల ప్రజలకు, వైకాపాకార్యకర్తలు అభిమానులకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.



# జాతీయ అవార్డ్ గ్రహీత సురేష్ దంపతులకు ఘన సన్మానం



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** జాతీయ అవార్డు గ్రహీత కునాటి సురేష్‌ని ఘన రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు. గుమ్మడిపూడి దశరదాచారి. కునాటి సురేష్ జాతీయ అవార్డ్ గ్రహీతని వారి నివాసంలో ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం కుటుంబ సభ్యులు పాల్గొనటం జరిగింది. కునాటి సురేష్ సమాజానికి చేసినటువంటి సేవని క్రింద కొనియాడడం జరిగింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఊరందురులో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులుగా పని చేయుచున్న కూనాటి సురేష్ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నికయ్యారు. ఉపాధ్యాయునిగా తాను విద్యా శాఖకు ఎన్నో సేవలు అందించారు. పాఠ్యపుస్తక రచయితగా గత మూడు తరాల పుస్తకాలను రచించారు. పాఠ్యపుస్తకాలను అనువదించారు. అంద విద్యార్థుల కోసం ఆడియో ఫైల్స్ ను తయారుచేసి ఉచితంగా అందించారు. కరోనా లాక్ డౌన్ కాలంలో వేలమంది విద్యార్థులకు ఆన్లైన్లో ఉచితంగా పాఠాలను చెప్పడం జరిగింది అదేవిధంగా టీచర్లకు ట్రైనింగ్లు ఇవ్వడానికి ఫోరంను స్థాపించడంలో రాష్ట్రస్థాయిలో కీలక పాత్ర పోషించారు. ఉపాధ్యాయులకు అవసరమైనటువంటి సాంఘిక శాస్త్ర డిజిటల్ కంటెంట్ ను రూపొందించి ఉచితంగా కొన్ని వేల మంది ఉపాధ్యాయులకు అందించడం అదేవిధంగా హైదరాబాదుకు చెందినటువంటి ప్రావీణ్య ఫౌండేషన్ సహకారంతో 2500 పాఠశాలల్లో ఐదు లక్షల మంది పిల్లలకు ఉపయోగపడేలా కంప్యూటర్ విద్యను ఉచితంగా అందించడం జరిగింది. గురుదేవా డాట్ కామ్ అనేటటువంటి వెబ్సైట్ని తాను సొంతంగా నిర్మించి 2010 సంవత్సరం నుంచి 23 లక్షల మందికి ఉపయోగపడేలా వెబ్సైట్ను నిర్వహించడం జరిగింది. డిజిటల్ థియేటర్, డిజిటల్ ల్యాబ్ తయారీలో శ్రీకాళహస్తి బాయ్స్ హై స్కూల్ నందు ప్రముఖ పాత్ర వహించడం జరిగింది. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులకు అవసరమైనటువంటి డిజిటల్ లెసన్ ప్లాన్లు, డిజిటల్ నోట్స్, పవర్ పాయింట్లు, వీడియోలు క్యూస్షన్ పేపర్లు, ప్రిన్సిపుల్స్ ఆఫ్ వాల్యుయేషన్ మొదలగునవి తాను తయారుచేసి వేలమంది ఉపాధ్యాయులకు ఉచితంగా అందించడం జరిగింది. విద్యార్థులకు అవసరమైన వర్క్ బుక్కులు తయారు చేయడం జరిగింది. విక్టోరియల్ సోషల్ స్టడీస్ అనేటటువంటి పుస్తకంలో దాదాపు 1000 చిత్రాలను, మ్యాపులతో కూర్చి విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా తయారు చేయడం జరిగింది. ఉమ్మడి చిత్తూరు జిల్లా కు విజయోస్తు విజయ సాధన సంకల్పం మహా సంకల్పం విజయ స్ఫూర్తి వంటి మెటీరియల్ తయారు చేసి జిల్లా సాంఘిక శాస్త్ర ఫలితాలలో ముందు ఉండేటట్లు చేయడంలో కీలకపాత్ర పోషించడం జరిగింది. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అనేక విద్యాపరమైనటువంటి ఆర్టికల్స్ రాయడం జరిగింది పాఠశాల స్థాయిలో రాజ్యాంగాన్ని తయారుచేసి విద్యార్థుల యొక్క హక్కులు బాధ్యతలను ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల యొక్క హక్కులు బాధ్యతలు తెలిసేలా దీనిని పాఠశాల స్థాయిలో అమలు చేయడం జరిగింది. ప్రతి సంవత్సరం దాదాపు 100 శాతం ఫలితాలు సాధించేలా చూడడం జరిగింది అంతేకాకుండా విద్యాపరమైనటువంటి శిక్షణా తరగతుల్లో రాష్ట్రస్థాయి రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించారు. మన టీవీలోనూ దూరదర్శన్లోనూ ఉపాధ్యా యులకు అవసరమైనటువంటి శిక్షణ తరగతులను అందించారు. డ్రాపోర్టుగా ఉన్నటువంటి విద్యార్థుల యొక్క తల్లిదం డ్రులను తరచూ కలిసి వారిని పాఠశాలకు వచ్చేలా చూడడం జరి గింది దీనికోసం నైట్ విషయం బడికి వస్తా స్కూల్ మేళ డోర్ టు డోర్ క్యాంపెయిన్ మొదలుకొని నిర్వహించడం జరిగింది. ఉపాధ్యాయులకు విద్యార్థులకు డిజిటల్ కంటెంట్ ను అందించడానికి ఉద్దేశించిన కేంద్ర ప్రభుత్వం దీక్ష అనేటటువంటి వెబ్సైట్లో కంటెంట్ క్రియేటర్ గాను కంటెంట్ రివ్యూ గాను విధులు నిర్వహిస్తూ ఉన్నారు. ప్రతి సంవత్సరం రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర స్థాయిలో అన్ని జిల్లాల్లో ఉన్నటువంటి సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులను ఎన్నిక చేసి వారిని రాష్ట్రస్థాయి అధికారుల చేత సన్మానించి ప్రశంసా పత్రాలు అందించడం జరిగింది. డిజిటల్ మ్యాపులు తయారు చేసి ఉపాధ్యాయులందరికీ ఉచితంగా ఇవ్వడం జరిగింది. ఆరు నుంచి పది తరగతుల వరకు ఉపాధ్యాయులకు అవసరమైనటువంటి పవర్ పాయింట్లను టీం ఏర్పాటు చేసి తయారు చేయించి అందరికీ ఉచితంగా అందించడం జరిగింది. విద్యార్థులకు వినూత్న బాదన పద్ధతులను ఉపయోగించి బోధించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠానికి పదవ తరగతి పాఠ్యపుస్తకాలు ఇంటర్మీడియట్ పాఠ్య పుస్తకాలు, డిజిటల్ కంటెంట్‌ని కూడా తయారు చేసి అందించడం జరిగింది.

# ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** రోడ్డు ప్రమాదాలు నివారించాలంటే ద్విచక్ర వాహనం నడిపే వారందరూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని సిఐ హనుమంతప్ప, ఎస్సై శివ శంకర్ అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి పోలీసులు ద్విచక్ర వాహనం హెల్మెట్ ధరించి ర్యాలీ ని కార్వేటి నగరం పురవీధులు ప్రభుత్వ కార్యాలయాల వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడిపే వారందరూ కచ్చితంగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే వారికి అపరాధ రుసుం, జైలు శిక్ష విధిత్తారన్నారు. కారు నడిపేవారు సీట్‌బెల్టు పెట్టుకొని కారు నడపాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.



# జూనియర్ కళాశాలలో ఓపెన్ స్కూల్ ప్రారంభం

**ఐరాల, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ఎంఈఓలు రుశేంద్రబాబు, దామోదర్ నాయుడు, ప్రిన్సిపాల్ పి. రెడ్డి రామరాజు ఓపెన్ స్కూల్ (దూర విద్య విధానం)ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐరాల జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు ద్వారా విద్యా విధానంపై అవగాహన కల్పించడానికి ర్యాలీ నిర్వహించారు. ఎంఈఓలు మాట్లాడుతూ ఈ ఓపెన్ స్కూల్ నందు పదవ తరగతి, ఇంటర్మీడియట్ చదువు కోవడానికి అర్హతలు ,చదువుకు దూరమైన వారికి, బడి మధ్యలో మానేసిన వారికి ఎస్ఎస్‌సిలో ఫెయిల్ అయిన వారికి, మరియు 14 సంవత్సరాల నుండి చదవగలిగిన, రాయగలిగిన పరిజ్ఞానం కలిగి ఎటువంటి విద్యార్హతలు లేనప్పటికీ ఆగస్టు 31, 2024 నాటికి 14 సంవత్సరాలు నిండిన వారందరూ అర్హులే. గరిష్ట వయోపరిమితి లేదు. ఐదు సంవత్సరాలు ప్రవేశం పొందిన తర్వాత ఐదు సంవత్సరాలలో తొమ్మిది పర్యాయాలు పరీక్ష రాసే అవకాశం ఉంది. రిజిస్ట్రేషన్ రుసుం అందరికీ వంద రూపాయలు, అడ్మిషన్ ఫీజు జనరల్ కేటగిరి పురుషులకు 1300 రూపాయలు, ఇతరులు అనగా మహిళలు, ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనారిటీలు, దివ్యాంగులు, ఎక్స్ సర్వీస్ మెన్ లకు 900 రూపాయలు. అడ్మిషన్ ఫీజు రాయితీ పొందేవారు సంబంధిత ధ్రువీకరణ పత్రాలు ఆన్లైన్ అప్లికేషన్లో అప్లోడ్ చేయవలెను. దివ్యాంగ విద్యార్థులకు పరీక్ష ఫీజుల్లో రాయితీ కలదు. కావున విద్యార్థినీ విద్యార్థులు ఈ అవకాశం ఉపయోగించుకోవాలని కోరారు.



## పేటలో ఘనంగా గణేష్ ఉత్సవాలు

**సూళ్లూరు, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలోని వినాయక చవితి వేడుకల్లో భాగంగా షార్ బస్టాండ్ సమీపంలో పీర్ల సావిడి దగ్గర వెలసి ఉన్న గణెష్ ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఒక చోట ఉట్టి కార్యక్రమాల్లో యువకులు ఉత్సాహంతో పాల్గొన్నారు. అదేవిధంగా షార్ బస్టాండ్ సెంటర్లో కేరళ వాయిద్యాలు పండరి భజన పాటకచ్చేరి భక్తులను కనువిందు చేశారు. గణ నాధుడిని దర్శించుకునేందుకు ఎలాంటి అవాంచ నీయ సంఘటనలు జరగ కుండా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు భైరి పార్థశారది రెడ్డి పొన్నా కాటయ్యలు భక్తులకు ప్రసాదాలు అందజేశారు.



## నేడు సాంఖ్యక శాస్త్ర విభాగంలో అతిథి ఉపన్యాసం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**

శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం సాంఖ్యక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో పద్మభూషణ్ ఆచార్య సిఆర్ రావు అతిథి ఉపన్యాసం ప్రతి ఏడాది నిర్వహిస్తున్నట్లుగానే ఈ సంవత్సరం కూడా సెప్టెంబర్ 10వ తేదీన ఎస్వీయూ సెనేట్ హాల్లో మంగళవారం నిర్వహిస్తున్నట్లు విభాగాధిపతి ఆచార్య బి.సరోజమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అతిథి ఉపన్యాసంలో ముఖ్య అతిథులుగా ఎస్వీయూ విసి ఆచార్య సిహెచ్ అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎం.భూపతి నాయుడు, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య తులసి రామకృష్ణారెడ్డి హాజరవుతున్నట్లు వెల్లడించారు. ఈ అతిథి ఉపన్యాసంలో సాంఖ్యక శాస్త్ర విభాగ సాంఖ్యక శాస్త్రంలో నిష్ణాతులైన సీనియర్ ఆచార్యులచే అతని ఉపన్యాసం ఇప్పించడం ద్వారా విద్యార్థులకు సబ్జెక్టుపై అవగాహనతో కూడిన పరిజ్ఞానం అలబడుతుందన్నారు. విద్యార్థులు ఇటువంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## క్యాన్సర్ సదస్సు బ్రోచర్ ఆవిష్కరణ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**

బయోటెక్నాలజీ, మెడిసిన్ క్యాన్సర్ థెరప్యూటిక్స్" మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు బ్రోచర్ ను శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఛాంబర్ లో సోమవారం విసి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు ఆవిష్కరించారు. ఎస్వీయూ బయోటెక్నాలజీ విభాగం, యూనివర్శిటీ ఆఫ్ హెమటాలజీ, ఆంకాలజీ, యూనివర్శిటీ ఆఫ్ అలబామా బర్మింగ్‌హామ్ తో కలిసి 2024, డిసెంబర్ 27 నుంచి 29 వరకు ఎస్వీయూలో ఈ సదస్సును నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సు కన్వీనర్లుగా బయోటెక్నాలజీ విభాగాధిపతి ఆచార్య కె.వి.సరిత, మెడికల్ ఆంకాలజీలో అసోసియేట్ ప్రొఫెసర్ మల్లా మిధున్, డాక్టర్ పూర్ణచంద్ర నాగరాజు వ్యవహరిస్తారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ ఆచార్య తులసి రామకృష్ణా రెడ్డి, ఆచార్య విజయసారథిరెడ్డి, సైన్స్ విభాగాల ఆచార్యులు పాల్గొన్నారు.

## గత వైసీపీ పాలన మొత్తం టెర్రరిస్ట్ పాలనే

### టీడీపీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు నరసింహ యాదవ్



**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** 2019-24 మధ్య ఐదేళ్ల కాలంలో వైకాపా ప్రభుత్వం చేసింది మొత్తం టెర్రరిస్ట్ పాలనే అని టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు గొల్ల నరసింహయాదవ్ ఆరోపించారు. సోమవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ అయి నేటికి సరిగ్గా సంవత్సర కాలం పూర్తి అయిందన్నారు. ఆయన అక్రమ అరెస్టును కులాలు, మతాలు ప్రాంతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఖండించారని గుర్తు చేశారు.అదేవిధంగా 70 దేశాల్లో చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ వేలాదిమంది పార్టీలకు అతీతంగా నిరసన ప్రదర్శనలు చేశారని తెలిపారు. ఇలాంటి సంఘటన 75 సంవత్సరాల భారతదేశ చరిత్రలో ఏ రాజకీయ నాయకుడికి జరగలేదని హర్షం వ్యక్తం చేశారు.స్కిల్ డెవలప్మెంట్ కేసులో అక్రమాలు జరిగాయని జగన్మోహన్ రెడ్డి తప్పుడు కేసులు పెట్టి అరెస్టు చేసినా.. ఇప్పటివరకు ఒక్క సాక్ష్యం కూడా జగన్ నిరూపించలేకపోయాడని మండిపడ్డారు.జూన్ 12న ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయగానే ఇచ్చిన హామీలను నిలబెట్టడానికి చంద్రబాబు నిరంతరం కృషి చేస్తున్నాడని అన్నారు.ఇందులో.. అధికారంలోకి రాగానే తాము ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు 4000 రూపాయలు ఇచ్చాడు. అలాగే ఇసుక ఉచితంగా ప్రజలకు పంపిణీ చేస్తున్నారు. రైతులకు మోసం చేసే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేశారు. ఐదు రూపాయలకే అన్నా క్యాంటీన్ల ద్వారా పేదవాడికి ఆకలి తీరుస్తున్నాడని కొనియాడారు.గత ఐదేళ్ల వైసిపి పాలనలో లూటీలు నేరాలు కక్షలు కార్పన్యాలు అక్రమ అరెస్టులు అరాచకాలతోనే జగన్ ప్రభుత్వం కొనసాగిందని,నేడు చంద్రబాబు లాంటి ప్రజాస్వామ్యవాది పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని స్పష్టం చేశారు.దీనికి తాజా ఉదాహరణ విజయవాడలో ముంపుకు గురైన ప్రాంతాలలో ప్రభుత్వం తరుపున చంద్రబాబు చేస్తున్న కృషే నిదర్శనమని నొక్కివొక్కాడించారు. ఈ సమావేశంలో తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ ఆర్సి మునికృష్ణ, పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి చేజర్ల మనోహర్ ఆచారి, పార్లమెంట్ కార్యదర్శులు ముని రామయ్య చెంబుకూరు రాజయ్య,మీడియా కో-ఆర్డినేటర్ చింతా చెంగయ్య, నాయకులు రామచంద్రయ్య, గంధం బాబు,రామచంద్ర ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్షా ఉద్యోగుల ప్రాంతీయ సదస్సును జయప్రదం చేయండి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాయలసీమ సమగ్ర శిక్షా ఉద్యోగుల హక్కుల సాధన ప్రాంతీయ సదస్సును జయప్రదం చేయాలని సోమవారం వేమన విజ్ఞాన కేంద్రంలో గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు జి.బాలసుబ్రమణ్యం, జిల్లా కార్యదర్శిలు జయచంద్ర, ఆర్.లక్ష్మి, సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం తిరుపతి జిల్లా గౌరవాధ్యక్షుడు గండికోట నాగ వెంకటేష్ మాట్లాడుతూ హెచ్ఆర్ పాలసీ, రెగ్యులరైజేషన్, సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత, సమ్మె జీతం, సమ్మె కాలపు అగ్రిమెంట్స్ అమలు కోరుతూ తదితర డిమాండ్ సాధన కోసం చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య, వైయస్సార్ కడప జిల్లాల రాయలసీమ ప్రాంతీయ సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ ఛైర్మన్ ఎ.వి. నాగేశ్వర రావు, రాష్ట్ర ఛైర్మన్ కాంతారావు హాజరవుతారని తెలిపారు. ఈ ప్రాంతీయ సదస్సు సెప్టెంబర్ 16, 2024, సోమవారం ఉదయం 10 గంటలకు వేమన విజ్ఞాన కేంద్రం, యశోద నగర్, తిరుపతిలో జరుగుతుందని, చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య, వైయస్సార్ కడప జిల్లాల సమగ్ర శిక్షా ప్రాజెక్టులో పరిధిలో ఎంఈఓ ఆఫీస్ స్టాఫ్, భవిత స్టాఫ్, హై స్కూల్ అప్పర్ స్కూల్ పనిచేస్తున్న పార్ట్ టైం టీచర్స్, కేజీబీవి ప్రిన్సిపాల్, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది, జిల్లా ఆఫీస్ సిబ్బంది, ఇంజనీరింగ్ స్టాఫ్ అందరు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర కో-ఛైర్మన్ డాక్టర్ నాగరాజు, సమగ్ర శిక్ష జేఏసీ తిరుపతి జిల్లా కోశాధికారి శివ, ధనపాల్ పాల్గొన్నారు.



## చేతివృత్తులతో మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నేటి ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో ప్రతి మహిళ చేతివృత్తుల ద్వారా ఆర్థికాభివృద్ధి సాధన్ను కుటుంబాల కు బాసటగా నిలవాలని రాస్ మహిళా పొదుపు సంఘాల ప్రాజెక్టు డైరెక్టర్ వి.నాగరా పిలుపు నిచ్చారు. రాస్‌జన్ శిక్షణ్ సంస్థాన్ ఆధ్వర్యంలో ఆటోనగర్‌లోని రాస్ క్లస్టర్ కార్యాలయ ఏర్పాటు చేసిన మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణా కార్యక్రమాన్ని ఆయన సోమవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మహిళ అభ్యున్నతికి కోసం రాస జన్ సిక్షన్ సంస్థ నిర్వహించే వివిధ రకాల చేతివృత్తుల శిక్షణను అందరూ సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధితో అభివృద్ధి పథంలో నడవాలని కోరారు. జన్ శిక్షణ్ సంస్థాన్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ సుధాకర్రెడ్డి మాట్లాడుతూ రాస్ నిర్వహించే కార్యక్రమాల గురించి వివరించారు. ప్రతి మహిళా చేతివృత్తులతో పాటుర పొదుపు సంఘాలలో చేరి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, వివిధ ప్రభుత్వ పథకాల గురించి తెలియజేశారు. అనంతరం టైలరింగ్ శిక్షణకు విచ్చేసిన మహిళలకు ఉచితంగా టైలరింగ్కు సంబంధించిన ముడి సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాస్ సిబ్బంది నాగేశ్వర రావు, ఈశ్వరమ్మ, సత్యనారాయణ, 50 మంది మహిళలు పాల్గొన్నారు.





## జిల్లా ఎస్సీ, ఎస్టీ ప్రెసిడెంట్‌గా బాలాజీ

**పలమనేరు, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్సీ, ఎస్టీ ప్రెసిడెంట్‌గా బాలాజీనికినియామక పత్రం అందించారు. సోమవారం నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్ వారు ఏపీ స్టేట్ ప్రెసిడెంట్ సయ్యద్ ముబారక్, సహకారంతో పట్టణంలోని పాత పేటకు చెందిన ఎస్సీ ఎస్టీ జిల్లా ప్రెసిడెంట్ బాలాజీని ఎన్నుకున్నారు. ఇందులో కొంతమందిని సభ్యులుగా నియమించారు. వీరందరూ స్థానిక పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న అర్బన్ సీఐ నరసింహారాజు, ఎస్సై స్వర్ణ తేజ ను కలసి పూలహారం వేసి శాలవాకప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సెల్ ప్రెసిడెంట్, డౌల, జిల్లా మహిళా సెల్ ప్రెసిడెంట్ సబిత, హరిత, ఐశ్వర్య, కవిత, ఆలీ, షబ్బీర్, జగపతి, తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎం వాడ కమ్యూనిటీ హాల్‌కు ఫ్యాన్ వితరణ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా అదేశాలు మేరకు పట్టణంలోని ఎంఎంవాడ మహిళలు అభ్యర్థన మేరకు కమ్యూనిటీ హాలుకై స్థానిక మహిళలు రేవతి, మునెమ్మకి వీరమహిళ పి.లక్ష్మి సీలింగ్ ఫ్యాన్ వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో వీరామహిళ సొట్ట రాజ్యలక్ష్మి, నాయకులు కావలి శివకుమార్, రవి కుమార్ రెడ్డి. సురేష్ పాల్గొన్నారు.



# 13న కార్వేటినగరం ప్రభుత్వ ఐటిఐలో జాబ్‌మేళా

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** నగరంలో ఉన్న ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ ఐటిఐలో 13న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ గణేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముత్తూట్ ఫైనాన్స్, శ్రీరామ్ చిట్ ప్రైవేట్ లిమిటెడ్, సంబంధించి జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్, డిఆర్డిఏ సంయుక్తంగా నిర్వహించే జాబ్ మేళా, విద్యార్హత 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల లోపు వయసు గల పురుషులు, స్త్రీలు, ఐటిఐ 10వ తరగతి ఇంటర్ డిగ్రీ పాస్, లేక ఫెయిల్ అయిన యువతీ యువకులు పాల్గొనాలన్నారు. పూర్తి వివరాలకు 8142509017,7993502145. సంప్రదించాలన్నారు.